



# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :285 08 మంగళవారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## తాతా మధును బర్తరఫ్ చేయాలి

- స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి: ఏలేటి

హైదరాబాద్,సెప్టెంబర్1( ప్రజా వీక్షణం ):

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్టుగా భావిస్తున్న వ్యాఖ్యలు శాసనసభ వేదికగా తీవ్ర దుమారాన్ని రాజేశాయి. సభలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగ గబద్ధమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎమ్మెల్యేల తరఫున స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...

## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్..!

- డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు
- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య



తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సహా పలువురు సీనియర్ నేతలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ...మిగతా 2 లో...

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు



తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవు తోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలే పారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.

...మిగతా 2 లో...

# అసెంబ్లీలో రచ్చ...

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

- 22-ఏపై చర్చకు బీజేపీప సభ్యుల పట్టు
- భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు
- బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి



తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... ...మిగతా 2 లో...

## భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర...

- దేశాన్ని ముందుకు నడిపిస్తున్నది వారే
- భారత చరిత్రలో మహిళలే అసలైన మార్పునకు మార్గదర్శకులన్న ఓం బిర్లా
- స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు మహిళల పాత్ర కీలకమని వెల్లడి
- నేటి మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని వ్యాఖ్య
- మహిళా శాసనసభ్యుల కోసం జాతీయ మహిళా కమిషన్ ప్రత్యేక వర్క్‌షాప్



భారతదేశ చరిత్ర, వారసత్వంలో మహిళలు ఎల్లప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా నిలుస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

...మిగతా 2 లో...



## ఇది దుశ్శాసన సభ...

### మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

- శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళితే ఉక్కు పాదం మోపారన్న కేటీఆర్
- తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదని వెల్లడి
- ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆరోపణ

ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మ రించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

- తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి ఛైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసన మండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యం తరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. ...మిగతా 2 లో...

## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

- స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు
- వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- తాతా మధును బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు



అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దరిమిలా తెలంగాణ రాజకీయం ఒక్క సారిగా వేడెక్కింది. ...మిగతా 2 లో...

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం...



- బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా అడ్డుకోవాలనే కుట్రతో రేవంత్ ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు
- శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వ్యాఖ్య
- శాసనసభ కౌరవసభలా మారిందని విమర్శ

02

## అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోలీసులకు ఆదేశం
- ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ

హైదరాబాద్,సెప్టెంబర్1( ప్రజా వీక్షణం ):

తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. ...మిగతా 2 లో...



ప్రజావీక్షణం దినపత్రిక

# మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం.. డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు సహజమేనని, కానీ మహిళలపై అనుచితమైన, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు. డీఎంకేకు ఓటు వేయని ప్రజలను ఆ పార్టీ నేతలు విమర్శించడంపై ఆయన మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించకపోవడం వల్లే డీఎంకే నేడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని విజయ్ విమర్శించారు. అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, డీఎంకే బండారం మొత్తం అధికారిక రికార్డుల్లో, అసెంబ్లీ లైబ్రరీలో అందుబాటులో ఉందని విజయ్ అన్నారు. 1977 నాటి సర్కారియా కమిషన్ నివేదికను ఆయన ఉటంకించారు. వీరాణం పైప్‌లైన్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టులు ఇచ్చేందుకు కమీషన్లు డిమాండ్ చేశారని, ఒక నిర్దిష్ట కంపెనీకి అనుకూలంగా వ్యవహరించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేగాక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలను కూడా విజయ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ ఫండ్ల పేరుతో పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారని, కొన్ని లావాదేవీలలో 7.5 నుంచి 10 శాతం వరకు కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వి. సెంథిల్ బాలాజీ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. ఈ అక్రమ లావాదేవీలలో మాజీ మంత్రికి సంబంధించిన అధికారులు, వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారని విజయ్ తెలిపారు. ఈడీ ఆరోపణలకు సంబంధించి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ పేర్లను కూడా ఆయన ప్రస్తావించారు. అయితే, ఇవి కేవలం ఏజెన్సీ చేసిన ఆరోపణలు మాత్రమేనని, కోర్టులో ఇంకా రుజువు కాలేదని గమనించాలి. డీఎంకే అవినీతికి సంబంధించిన రికార్డులు చాలా ఉన్నాయని, అవన్నీ చదవాలంటే దాదాపు రెండు రోజులు పడుతుందని, అందుకే సభలో కేవలం సారాంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నానని విజయ్ చెప్పారు. ఇప్పటికే బహిరంగ రికార్డుల్లో ఉన్న ఆధారాల కోసం డిమాండ్ చేయడం మాని, తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డీఎంకేకు సవాల్ విసిరారు. తాను పదవి కోసమో, అధికారం కోసమో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, ఎన్టీ రామారావు వంటి మహనీయుల వారసత్వాన్ని గుర్తుచేస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై ప్రజల అభిమానమే అంతిమంగా గెలుస్తుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

కొడంగల్‌లో 81 వేల ఓట్లు తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సారంపల్లి సేవలు చిరస్మరణీయం రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

# అసెంబ్లీలో రచ్చ...

## బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

మొదటిపేజీ తరువాయి

బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు. ప్రొసీజర్ ప్రకారం సభ నడవాలని అన్నారు. 22-ఏపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి

శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# తాతా మధును బర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష నేత కేసీఆర్ తక్షణమే దీనిపై సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధు కావాలని మాట్లాడారా లేక ఎవరైనా మాట్లాడించారా అని ప్రశ్నించిన ఏలేటి... ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించిన సదరు ఎమ్మెల్సీని పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సభలో తీవ్రస్థాయిలో మండిపడుతూ, కేసీఆర్ క్షమాపణలు చెప్పాల్సిందేనని, మధుపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు జరిగిన తీవ్ర పరాభవంపై మంత్రి సీతక్క అసెంబ్లీలోనే భావోద్వేగానికి గురై కంటతడి పెట్టగా... స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా తీవ్ర మనస్తాపంతో భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం సభను కుదిపివేసింది. మరోవైపు 22-ఏ నిషిద్ధ భూముల వివాదంపై ప్రభుత్వాన్ని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. 22-ఏ భూముల్లో జరిగిన అక్రమాలపై స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డే క్షమాపణలు చెప్పాలని, అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు సభలోనే స్పష్టమైన హామీ ఇస్తే తమ నిరసనను విరమిస్తామని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా ఇతర అంశాలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. 'ధరణి'పై నిజంగానే ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని నిలదీసిన ఆయన... ఒకవేళ జరిగితే ఆ ఆడిట్ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఇది దుశ్శాసన సభ...

## మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో 'స్మాష్ ది పాట్రియార్కీ' అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు" అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే...

# మహిళా ఎమ్మెల్యే చీర లాగిన వాళ్లను వదిలిపెట్టం...

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తిన ఆయన... అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, మేం అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? నల్ల టీషర్టులపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం నేరమా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు లేదా?" అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో అభివర్ణించారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై జరిగిన ఈ దాడులు, అక్రమ అరెస్టులన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# భారత చరిత్రలో మహిళలది కీలక పాత్ర...

మొదటిపేజీ తరువాయి

వారి నాయకత్వ పటిమను మరింత బలోపేతం చేసేందుకు సరైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు ఫరీదాబాద్‌లో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళా శాసనసభ్యుల కోసం నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలో మహిళలు ఎప్పుడూ మార్పునకు మార్గదర్శకులుగా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి దేశ నిర్మాణం వరకు, రాజ్యాంగ రూపకల్పన నుంచి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడం వరకు వారి పాత్ర ఎంతో విశిష్టమైనది" అని కొనియాడారు. దేశం సంస్థాగత నిర్మాణం, ఆధ్యాత్మిక, మత, సాంస్కృతిక సంప్రదాయాలలో మహిళల సహకారం, గౌరవం, నాయకత్వం ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కేవలం మార్పునకు సంకేతంగా నిలవడమే కాకుండా, వివిధ రంగాలలో అపూర్వమైన విజయాలు సాధిస్తూ, తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని ఓం బిర్లా అన్నారు. వారిలో ఉన్న సహజసిద్ధమైన నాయకత్వ లక్షణాలను గుర్తించి, వాటికి మరింత పదును పెట్టేందుకు తగిన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. "మహిళలకు సాధికారత కల్పించడం, వారి కోసం ఇలాంటి సామర్థ్య పెంపుదల వర్క్‌షాప్‌లు నిర్వహించడం రెండూ అత్యంత ముఖ్యమైన అంశాలు" అని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, మహిళా శాసనసభ్యుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రాహత్కర్‌ను ఓం బిర్లా ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళా నాయకులలో కొత్త స్ఫూర్తిని నింపుతాయని, ప్రజాసేవలో వారిని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్క్‌షాప్ ద్వారా మహిళా ప్రజాప్రతినిధులు కొత్త విషయాలు నేర్చుకుని, తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు.

# మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

మొదటిపేజీ తరువాయి

ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, కీలక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఆందోళనల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌లను సీఎం స్వయంగా పరిశీలించి, అధికారులను ఆరా తీశారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంతో భేటీ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన దళిత ఎమ్మెల్యేలు... బీఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని... సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సీఎం కార్యాలయం విడుదల చేసింది.

# నేడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

యునెస్కో సెప్టెంబర్ 8వ తేదీని అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం గా ప్రకటించింది. దీనిని నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాము. ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. దీని ముఖ్య ఉద్దేశం అక్షరాస్యతను వ్యక్తులు మరియు సంఘాలకు అందించడం. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

# అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , సెప్టెంబర్ 07:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మంథని మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు పేరుతో నిర్మించిన దుద్దిళ్ల శ్రీపాద రావు సెంట్రల్ హాల్ ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రివర్గ సభ్యులు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జటిలమైన రాజకీయ భవిష్యత్తు!

ఏదీ తెగేదాకా లాగోద్దనేది పెద్దల వాదన. సమస్యను చిన్నదిగా ఉన్నప్పుడే సామరస్యంగా పరిష్కరించుకుంటే అన్ని సర్దుకుంటాయి. కానీ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉంది. పరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు.తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు.మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది. కానీ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నరు.

# 25 వసంతాల మైలురాయిని చేరుకున్న స్వర్ణ భారతి ట్రస్టు.. నెల్లూరులో అంబరాన్ని అంటిన సంబరాలు!





**ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా వైభవంగా ప్రారంభమైన రజతోత్సవ వేడుకలు .**

**మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మార్గదర్శకత్వంలో, ట్రస్టు చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన కార్యక్రమం.**

నెల్లూరు, సెప్టెంబర్ 07:( ప్రజా వీక్షణం)

సామాజిక సేవారంగంలో రెండున్నర దశాబ్దాల పాటు నిర్విరామంగా సేవలు అందిస్తూ, దేశానికే ఆదర్శంగా నిలిచిన ప్రతిష్టాత్మక 'స్వర్ణ భారతి ట్రస్టు' తన ప్రస్థానంలో అరుదైన మైలురాయిని తాకింది. నెల్లూరు జిల్లా వెంకటాచలంలో ఉన్న స్వర్ణ భారతి ట్రస్టు 25 వసంతాలు (రజతోత్సవాలు) పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ద్విదిన వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన ఉద్దండులు, ప్రముఖుల రాకతో ఈ వేడుకల ప్రాంగణం పూర్తిగా జనసంద్రంగా మారింది.ఈ చారిత్రాత్మక వేడుకలను ప్రారంభించడానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, నిడారైన పాలనకు ప్రతీక అయిన యోగి ఆదిత్యనాథ్ కి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు స్వర్ణ భారతి ట్రస్టు చైర్మన్ అయిన డా. కామినేని శ్రీనివాస్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న యోగి ఆదిత్యనాథ్ రాకతో ఈ వేడుకల ప్రాంగణంలో సందడి ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది.దేశానికి ఉప రాష్ట్రపతిగా సేవలందించి, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో విలువలను స్థాపించిన మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దివ్యోపస్థితి, వారి మార్గదర్శకత్వం ఈ ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చింది. వారిద్దరితో పాటు డా. కామినేని శ్రీనివాస్ తదితరులు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి రజతోత్సవ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.వేడుకల ప్రారంభ సూచకంగా ట్రస్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను విశేషంగా అలరించాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయతా భావాలను ఉట్టిపడేలా విద్యార్థులు, కళాకారులు ప్రదర్శించిన కళా రూపాలు అందరి ప్రశంసలను అందుకున్నాయి. ఈ కార్యక్రమాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ అట్టహాస రజతోత్సవ ప్రారంభ వేడుకల్లో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు, రాజకీయ దిగ్గజాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర కేబినెట్ మంత్రులు వై. సత్యకుమార్ యాదవ్, పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, సర్వశ్రేయస్సు కోరే శ్రేయోభిలాషులు మరియు కైకలూరు నియోజకవర్గ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వర్ణ భారతి ట్రస్టు గత 25 ఏళ్లుగా విద్య, ఉపాధి శిక్షణ, గ్రామీణాభివృద్ధి రంగాలలో అందించిన సేవలను వక్తలు కొనియాడారు.అలాగే భవిష్యత్తులో ఈ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు.

# 22 ఏళ్ల బోధనా సేవకు దక్కిన అరుదైన గౌరవం

## మందన్న గోపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం)

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా 22 ఏళ్లుగా అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న పాలకొడేరు మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మందన్న గోపాల్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ మాతృదేవోభవ సత్సంగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మందన్న గోపాల్‌కు నిర్వాహకులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రెండు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించేందుకు గోపాల్ చేసిన కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు ఈ అవార్డు లభించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మందన్న గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం తనకు ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కంటే గొప్ప ఆనందం మరొకటి లేదన్నారు. తన సేవలను గుర్తించి అందించిన ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల ఉన్నతికి మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.గోపాల్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడంపై విశ్రాంత ఏఈ సంకు వెంకటరత్నం హర్షం వ్యక్తం చేశారు. తన కుమారుడి సేవలకు లభించిన ఈ గౌరవం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. 22 ఏళ్ల బోధనా ప్రస్థానానికి లభించిన ఈ పురస్కారం.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుడి అంకితభావానికి దక్కిన గౌరవమని అభివర్ణించటం విశేషం.

# రైలులో నిషేధిత గడ్డి మందు స్వాధీనం..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 07 ( ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రైలులో అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డి మందును కాగజ్‌నగర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ముందస్తు సమాచారం మేరకు బల్లార్షా నుంచి మంచిర్యాల వైపు వెళుతున్న రామగిరి ఎక్స్‌ప్రెస్ (17004)లో ప్లాట్‌ఫామ్ నంబర్-2 వద్ద ఆర్‌పీఎఫ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మొత్తం 81 గడ్డి మందు ప్యాకెట్లు, 5 లీటర్ల సామర్థ్యం కలిగిన ఐదు క్యాన్లు, 1 లీటర్ సామర్థ్యం కలిగిన ఐదు క్యాన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మందును కాగజ్‌నగర్ వ్యవసాయ శాఖ అధికారి శ్రీ రామకృష్ణకు అప్పగించారు.ఈ తనిఖీల్లో కాగజ్‌నగర్ రైల్వే ఆర్‌పీఎఫ్ ఎస్ఐ కుమారి ప్రాచీ దేవి, ఏఎస్ఐ ఆర్. దాసు, సిబ్బంది కమలేష్ కుమార్ సింగ్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్ మీణా తెలిపారు.



# వీధిదీపాలతో అంజయ్యనగర్ ప్రాంతాలకు వెలుగులు

## -- ముద్దం నర్సింహ యాదవ్ చొరవతో సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

బోయినపల్లి: సెప్టెంబర్ 7, (ప్రజా వీక్షణం)



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ ప్రాంతంలో చాలాకాలంగా వీధిదీపాలు లేక రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికుల సమస్యకు పరిష్కారం లభించింది. ముద్దం నర్సింహ యాదవ్ చొరవతో పలు ప్రాంతాల్లో నూతనంగా వీధిదీపాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అంజయ్యనగర్‌లోని సుబ్బారెడ్డి భవనం వెనుక వైపు లైన్, మజీద్ గల్లి, మూసవి చౌరస్తా, అబ్రార్‌నగర్, అబ్రార్‌నగర్ మజీద్ ప్రాంతాల్లో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకటి నెలకొని స్థానికులు, మహిళలు, వృద్ధులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ముద్దం నర్సింహ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యను గుర్తించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల సహకారంతో ఆయా ప్రాంతాల్లో కొత్తగా వీధిదీపాలను ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లో చీకటి సమస్య తొలగింది. వీధిదీపాలు అందుబాటులోకి రావడంతో రాత్రి సమయంలో రాకపోకలు మరింత సులభంగా, సురక్షితంగా మారాయని స్థానికులు పేర్కొన్నారు. తమ సమస్యను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముద్దం నర్సింహ యాదవ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వీధిదీపాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో వెలుగులు నిండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవరకద్రలో బ్రహ్మోస్ దూసుకెళ్లేలా ప్రగతికి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక చొరవ..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా విక్షణం

బ్రహ్మోస్ తయారీ యూనిట్ కోసం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కృషి.. పాలమూరుకు పారిశ్రామిక, ఉద్యోగ అవకాశాలపై ఆశలు పెట్టుకున్నారు.దేవరకద్ర నియోజకవర్గం ఒకనాడు వలసలకు పేరొందిన పాలమూరు క్రమంగా ప్రగతికి పర్యాయపదంగా మారుతోంది. దేశం గర్వపడే బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్‌ను దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును దేవరకద్రకు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ప్రత్యేక చొరవ చూపుతున్నారు.దేవరకద్ర ప్రాంతంలో బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జీఎంఆర్, రాష్ట్ర ప్రభుత్వం తో, ముఖ్యమంత్రి గారు కేంద్ర రక్షణ శాఖతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కూడా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిస్తూ కేంద్ర రక్షణ శాఖతో చర్చలు జరుపుతున్నారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారిని ముఖ్యమంత్రి కలిసి స్థలం లీజు అంశంపై స్పష్టత ఇవ్వడంతో ప్రాజెక్టుపై మరింత ఆశలు నెలకొన్నాయి.

### అనుబంధ పరిశ్రమలకు అవకాశం..

డీఆర్డీఎల్ ఆధ్వర్యంలో బ్రహ్మోస్ తయారీ యూనిట్‌తో పాటు పరిశోధన కేంద్రం, నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాన యూనిట్‌కు అనుబంధంగా బ్రహ్మోస్ క్షిపణికి అవసరమైన విడిభాగాల తయారీ పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈలు, సేవా సంస్థలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.
పోలేపల్లి సెజ్‌లో ఇప్పటికే వివిధ పరిశ్రమలు ఏర్పాటైన నేపథ్యంలో బ్రహ్మోస్ యూనిట్ కూడా వస్తే దేవరకద్రతో పాటు ఉమ్మడి పాలమూరు పారిశ్రామిక రంగం మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది. ఈ దిశగా ఎమ్మెల్యే జీఎంఆర్, స్థానిక ప్రాంతానికి గరిష్ట ప్రయోజనం కలిగేలా ప్రాజెక్టును తీసుకురావడానికి కృషి చేస్తున్నారు.

### వ్యాపార వృద్ధికి ఊతం..

పాలమూరులో వ్యవసాయమే ప్రధాన ఆధారం. బ్రహ్మోస్ వంటి భారీ ప్రాజెక్టు రావడంతో రవాణా, మార్కెటింగ్ వ్యవస్థలు మెరుగుపడే అవకాశం ఉంది. ఇక్కడ పండించే వరి, పత్తి, వేరుసెనగ, కంది తదితర పంటలను ఇతర ప్రాంతాలకు సులభంగా తరలించేందుకు మెరుగైన రవాణా సదుపాయాలు ఏర్పడే అవకాశం ఉంది.దీంతో ఆహార ఉత్పత్తులు, వస్త్ర, ఆటోమొబైల్, హోటళ్లు, రవాణా, ఇతర వ్యాపార రంగాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

### మౌలిక వసతుల అభివృద్ధి..

పెద్ద రక్షణ పరిశ్రమ ఏర్పాటుతో ప్రాంతంలో రవాణా, విద్యుత్తు, నీటి సరఫరా వంటి మౌలిక వసతులు మరింత మెరుగయ్యే అవకాశం ఉంది. ఎన్ హెచ్ -44, ఎన్ హెచ్ -167లను అనుసంధానం చేసే రహదారుల వ్యవస్థతో పాటు రైలు, విమాన మార్గాలకు కూడా ప్రాధాన్యత పెరగనుంది.ఈ మౌలిక వసతుల అభివృద్ధి భవిష్యత్‌లో దేవరకద్రను పారిశ్రామికంగా మరింత కీలక ప్రాంతంగా మార్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### భూసేకరణకు సర్వే.. నెగోషియేషన్ కమిటీ..

బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భూముల విషయంలో కూడా ప్రక్రియ ముందుకు సాగుతోంది. చౌదర్పల్లి 17.18 ఎకరాలు, బస్వాయపల్లి 126.29 ఎకరాలు, జీనుగురాల 187.33 ఎకరాలు, మరో 84.18 ఎకరాల పట్టా, అసైన్డ్, ప్రభుత్వ భూములు కలిపి మొత్తం 416.18 ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం పరిశీలిస్తున్నారు.భూసేకరణకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించడంతో పాటు నెగోషియేషన్ కమిటీని ఏర్పాటు చేశారు.

### హైదరాబాద్--బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌కు బాట..

దేవరకద్రలో బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటైతే హైదరాబాద్--బెంగళూరు డిఫెన్స్ కారిడార్ అభివృద్ధికి కూడా మార్గం సుగమం అయ్యే అవకాశం ఉంది. రక్షణ రంగ పరిశ్రమలకు అనుకూలమైన ప్రాంతంగా పాలమూరు జిల్లాకు గుర్తింపు పెరిగే అవకాశం ఉంది. ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితులు, గుట్టలు వంటి అంశాలు భద్రతాపరంగానూ సానుకూలంగా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రధాన ప్రాంతాలకు దగ్గరగా దేవరకద్రచౌదర్పల్లి--బస్వాయపల్లి ప్రాంతం నుంచి ఎన్ హెచ్ -44కు సుమారు 18 కి.మీ., ఎన్ హెచ్ -167కు సుమారు 8 కి.మీ. దేవరకద్ర రైల్వే స్టేషన్‌కు సుమారు 10 కి.మీ., శంషాబాద్ విమానాశ్రయానికి సుమారు 102 కి.మీ. దూరం మాత్రమే ఉండటం కూడా ప్రాజెక్టుకు అనుకూల అంశంగా మారనుంది.



### భూముల విలువ పెరిగే అవకాశం..

బ్రహ్మోస్ వంటి భారీ జాతీయ స్థాయి రక్షణ ప్రాజెక్టు దేవరకద్రకు వస్తే ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు భూముల విలువ కూడా పెరిగే అవకాశం ఉంది. స్థిరాస్తి రంగం, వాణిజ్య కార్యకలా పాలు, సేవా రంగాల్లోనూ వృద్ధి చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక చొరవ..

దేవరకద్ర నియోజకవర్గానికి బ్రహ్మోస్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకు రావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, చేస్తున్న కృషి కీలకంగా మారింది.స్థానికంగా అవస రమైన భూముల గుర్తింపు నుంచి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ స్థా యిలో ప్రాజెక్టు అంశాన్ని ముందుకు తీసుకెళ్లే వరకు ఎమ్మెల్యే జీఎంఆర్, నిరంతరం చొరవ చూపుతున్నారు. దేవరకద్ర ప్రాంతానికి రక్షణ రంగ పరిశ్రమను తీసుకురావడం ద్వారా యువతకు ఉద్యోగాలు, స్థానికులకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు, ప్రాంతానికి మౌలిక వసతుల అభివృద్ధి కల్పించాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకారంతో కేంద్ర రక్షణ శాఖతో చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో త్వరలోనే ప్రాజెక్టుపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### ఉద్యోగ, ఉపాధికి భారీ అవకాశాలు..

బ్రహ్మోస్ యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటైతే మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఏరోనాటికల్, ఐటీ, ఇంజినీరింగ్, పరిశోధన తదితర రంగాల్లో ప్రత్యక్ష, పరోక్షంగా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.ఉత్పత్తి, నిర్వహణ విభాగాల్లో ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన వారికి అవకాశాలు లభించడంతో పాటు కార్యాలయ నిర్వహణ, భద్రత, రవాణా, సేవా రంగాల్లో కూడా మానవ వనరుల అవసరం పెరగనుంది.పాలమూరు యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇతర విద్యాసంస్థల నుంచి ఏటా ఉత్తీర్ణులయ్యే వందలాది మంది యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభించే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.

### దేవరకద్ర అభివృద్ధికి బ్రహ్మోస్ కీలక మలుపు..

బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ దేవరకద్రలో ఏర్పాటు కావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జీఎంఆర్ చేస్తున్న నిరంతర కృషి ఫలిస్తే.. రక్షణ రంగ పరిశ్రమతో పాటు అనుబంధ పరిశ్రమలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, మౌలిక వసతులు అభివృద్ధి చెంది దేవరకద్ర రూపురేఖలు మారే అవకాశం ఉంది.పాలమూరు వలసల జిల్లా నుంచి పారిశ్రామిక ప్రగతి వైపు అడుగులు వేస్తున్న వేళ.. దేవరకద్రలో బ్రహ్మోస్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవ కొత్త ఆశలకు నాంది పలుకుతోంది.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజావి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గురువయ్య, ఈశ్వరమ్మ,దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రఘు, సంధ్య, ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అనావతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. అనువాదన్న కార్యక్రమాన్ని భక్తులు సద్విని చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది వారు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పింఛన్ల నమోదు ఇన్చార్జి డిజిటల్ అసిస్టెంట్ల తో పూర్తయ్యేనా?

కర్లపాలెం ( బాపట్ల ) : సెప్టెంబర్ 7 ( ప్రజా వీక్షణం )

రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా సోమవారం విడుదల చేసిన పింఛన్ల నమోదు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం తుమ్మలపల్లి,పెద పులుగువారిపాలెం సచివాలయాల కి డిజిటల్ అసిస్టెంట్ లు లేక తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయా సచివాలయల పరిధిలోని పంచాయతీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో తుమ్మలపల్లి సచివాలయానికి ఉన్న డిజిటల్ అసిస్టెంట్ పదోన్నతి పై గత మూడు నెలల క్రితం అక్కడి నుంచి వెళ్ళిపోయారు.అనంతరం పెదగొల్లపాలెం డిజిటల్ అసిస్టెంట్ ను ఇన్చార్జి గా నియమించారు. అయితే ప్రస్తుతం పింఛన్ల నమోదుకు ప్రభుత్వం కేవలం పది రోజులు మాత్రమే ఇవ్వటంతో ఒకరోజు పెద్ద గొల్లపాలెం పంచాయతీకి మరొక రోజు తుమ్మలపల్లి పంచాయతీకి అర్జీలు స్వీకరించేలా అధికారులు ప్లాన్ చేశారు. అంటే కేవలం ఐదు రోజులు పెద్ద గొల్లపాలెం కి ఐదు రోజులు తుమ్మలపల్లి సచివాలయం పరిధిలో అర్జీలు స్వీకరిస్తారు. తుమ్మలపల్లి సచివాలయం పరిధిలో తుమ్మలపల్లి నర్రవారిపాలెం పేరలిపాడు పంచాయతీలు ఉన్నాయి. ఇదే సమస్య పెద పులుగు వారి పాలెం పంచాయతీలో కూడా నెలకొంది ఇక్కడ ఘనపవరం డిజిటల్ అసిస్టెంట్ ఇన్చార్జిగా ఉన్నారు ఇక్కడ కూడా ఇదే పందాను కొనసాగించబోతున్నారు. రెండు పంచాయతీలు మేజర్ పంచాయతీలు. వీరు కేటాయించే ఐదు రోజుల్లో అన్ని రకాల పింఛన్లు నమోదు పూర్తయ్యే అవకాశం లేదు. దీంతో తుమ్మలపల్లి పెద పులుగు వారి పాలెం గణపవరం పెద్ద గొల్లపాలెం పంచాయతీల్లో అర్హులైన పింఛన్లు నమోదు ప్రక్రియ పూర్తయ్యే అవకాశం లేదు. దీనికి వెంటనే అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పింఛన్దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత హేతుబద్ధత లేదు

## - మాలలకు అన్యాయం చేయకండి - న్యాయం చేసి సంక్షేమానికి నిధులు ఇవ్వండి - త్వరలో పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర - మాలాలంతా ఏకమై పోరాటాన్ని ఉధృతం చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7(ప్రజా వీక్షణం):

ఎస్సీల శాస్త్రీయబద్ధ పునర్ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల పెంపుకై పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్రను నిర్వహించనున్నామని టిఈఏఎం రాష్ట్ర గౌరవ సలహాదారులు సలాకుల శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, శనగ వెంకటేశ్వర్లు, కన్వీనర్ దాసరి రమేష్ లు తెలిపారు. సోమవారం చుంచుపల్లిలో గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా జరిపిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత హేతుబద్ధత లేదని రోస్టర్ పాయింట్లలో కూడా మాలలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు జరిగిన ఈ అన్యాయాన్ని మాలల చైతన్య యాత్ర ద్వారా పల్లె పల్లెకు వాడవాడకు వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా మాలలను జాగృతం చేసి మన వాణిని అసెంబ్లీ



సెక్రటరీ ఏట్ సాక్షిగా దిక్కులు పిక్కటిల్లేటట్లుగా వినిపించి వర్గీకరణలో మాల జాతికి న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఏకపక్షంగా ఒక వర్గానికి మేలు కలగడానికి అత్యుత్సాహంతో మన రాష్ట్ర ప్రభుత్వం మాల జాతికి చేసిన అన్యాయాన్ని ఒక కార్యాచరణ ప్రణాళిక బద్ధమైన ప్రజాస్వామిక బద్ధమైన చైతన్య యాత్రల ద్వారా పరిపాలకుల కళ్ళు తెరిపించి మాల జాతి భవిష్యత్ తరాలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలల్లో మాల జాతికి న్యాయం జరిగేంత వరకు, మాలల సంక్షేమం అభివృద్ధి ఐక్యతలే ఎజెండాగా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తొలుత రెండు ఉమ్మడి జిల్లాలలో గల 43 మండలాలను పూర్తి చేసినాక రాష్ట్రవ్యాప్తంగా జరుపుతామని భావ సారుప్యత గల అందరు మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని ఈ మాల చైతన్య యాత్ర యొక్క కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. ఈ మా న్యాయపరమైన పోరాటానికి అభ్యుదయవాదులు ప్రజాస్వామికవాదులు సామాజిక చైతన్యవాదులు మంత్రులు ఎమ్మెల్యేలు మిగతా ప్రజా ప్రతినిధులు మహిళా విద్యార్థి యువజన సంఘాలు రాజకీయాలకతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సంఘీభావాన్ని తెలిపి ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అత్యవసర సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సలాకుల శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్,శనగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ లతోపాటు కో కన్వీనర్లు బూర్గుల కరుణాకర్, శెట్టి కమలాకర్, సంఘ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు తలారి కిషోర్ బాబు, డి.సుధాకర్, తమ్మల్ల జోష్, మద్దాల మహేష్, ఉల్లోజు వెంకటరమణ, ఉల్లోజు ప్రియదర్శిని, సూరం వరప్రసాద్, రవి, మద్దెల ఆదర్శ్, రాజేశ్వరరావులతోపాటు ప్రచార కార్యదర్శులు శనగల లక్ష్మణ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవే చివరి ఘడియలు..

## ఆల ప్రీతి రెడ్డి..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా వీక్షణం

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవే చివరి ఘడియలు అని స్థానిక మాజీ ఎమ్మెల్యే కూతురు ఆల ప్రీతి రెడ్డి అన్నారు. సోమవారము దేవరకద్ర నియోజకవర్గంలో వరుసగా ఆరో రోజు కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై ఆందోళన కార్యక్రమాలు చేశారు.కౌకుంట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ.కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపిడివో కార్యాలయం ప్రజావాణి లో వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు ఆల ప్రీతి రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,గులాబీ కార్యకర్తలు..దేవరకద్ర నియోజకవర్గం లో వరుసగా ఆరో రోజు బీఆర్ఎస్ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.కౌకుంట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విధ్వంస పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ర్యాలీ నిర్వహించింది.కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపిడివో కార్యాలయం ప్రజావాణి లో బీఆర్ఎస్ నాయకులు ఆల ప్రీతి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,గులాబీ కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలచందర్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
08 మంగళవారం సెప్టెంబర్ 2026
5
www.prajaveekshanam.in

## భారత్ జో డో యాత్ర నేటికి 4 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి..

### రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం..

### టిపిసిసి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్వాల జిల్లా అబ్జర్వర్ రాజమూరి శ్రీనివాసులు..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా విక్షణం

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి అయినందుకు ఆయన వచ్చే ఎన్నికల్లో ప్రధానమంత్రి కావడం ఖాయమని టి పి సి సి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్వాల్ జిల్లా అబ్జర్వర్ రాజమూ రి శ్రీనివాసులు, అన్నారు. ఆయన సోమవారం ప్రజా వీక్షణం విలేకరితో మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర భారత దేశ ప్రజలను ఏకం చేయడంతో పాటు వారి సమస్యలను వినడం,వాటి పరిష్కారానికి చేయాల్సిన చర్యలు ,పోరాటాలే లక్ష్యంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎల్ఓపి నాయకుడు మరియు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, నేతృత్వంలో భారత్ జోడో యాత్ర వారి తో పాటు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ యాత్ర నా చరిత్ర లో ఒక మైలు రాయిగా నిలిచి పోతుంది కాంగ్రెస్ పార్టీ కోసం మరియు రాహుల్ గాంధీ, ప్రధాన మంత్రి అయ్యే వరకు నా ప్రాణం ఉన్నంత వరకు కష్ట పడుతూనే ఉంటా అని ఆయన అన్నారు.



## ప్రజావాణి కి నాలుగు దరఖాస్తులు..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజావి క్షణం

దేవరకద్ర ఎంపీడీవో కార్యాలయంలో సోమవారము అధికారులు నిర్వహించిన ప్రజా వాణికి నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. రెవెన్యూ కు సంబంధించి 2, ఎం పి ఓ కు 1, ఏపీవోకు 1, మొత్తం నాలుగు దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆ శాఖల అధికారులు పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ మహ్మద్ హర్షద్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## గోపన్ పల్లి లో ఇనుప కరెంటు స్తంభాలు తొలగింపు..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో ఇనుప కరెంటు స్థంబాల స్థానంలో సిమెంట్ స్థంబాలు మార్చాలని ఎమ్మెల్యే కి విన్నవించగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వగా సోమవారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మరియు వార్డ్ సభ్యులు, గ్రామ నాయకుల, విద్యుత్ సిబ్బంది, గ్రామ సిబ్బందితో కలిసి ఇనుప స్థంబాల స్థానంలో సిమెంట్ స్థంబాలు పాతడం జరిగింది.



## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వ విఫలం..

### నాయకులది ఆడిందట పాడిందే పాట..

### చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

### ఎంపీడీవో కార్యాలయం ముందు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజావిక్షణం

దేవరకద్ర మండలంలో అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వము పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆడింది ఆట పాడిందే పాటల ఉన్నదని మండల బి ఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో జోరుగా అధికార పార్టీ నాయకులు ఇసుక రవాణాను అక్రమంగా ఇతర జిల్లాలకు తరలిస్తున్న కూడా అటు మైనింగ్ అధికారులు కానీ ఇటు పోలీసు అధికారులు కానీ చూసి చూడనట్టుగా ఉన్నారని నాయకులు ఆరోపించారు. ఇసుక రమణ చేయడం వల్ల పూర్తిగా దాని వలన భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక వ్యాపారంలో ధనవంతులు అయ్యారని నాయకులు అన్నారు. పోలీసుల కనుసంధానంలో దేవరకద్ర మండలంలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా వ్యాపారం కొనసాగుతున్నదని నాయకులు ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా బెంజుల ద్వారా రాత్రి రాత్రిపూట అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని నాయకులు ఆరోపించారు . ఇప్పటికైనా మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో పార్టీ నాయకులు శ్రీకాంత్ యాదవ్, నరేందర్ రెడ్డి, కొండారెడ్డి, తిరుపతయ్య, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజ్, రామాంజనేయులు, రమేష్ గౌడ్, సత్యం సాగర్, అడ్డు, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం 420 ఎన్నికల హామీలనువెంటనే అమలు చేయాలి.

### హామీలు నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను నిలదీస్తాం: బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

### ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన నాయకులు..

దేవరకద్ర, సెప్టెంబర్ 7 ప్రజా విక్షణం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యం చేస్తూ ప్రజలను మోసం చేయడం తగదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని కోరుతూ సోమవారం బి ఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు,కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు అనేక హామీలను విస్మరిస్తోందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్నికల ముందు ప్రకటించిన పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మహిళలకు సంబంధించిన మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, పేద కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గృహ నిర్మాణం, తదితర హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ ఇసుక రవాణా పై అడ్డుకట్ట వేయాలని నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం చేయకుండా, వాటిని అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. వినతిపత్రంలో పేర్కొన్న డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, కొండారెడ్డి, రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,తిరుపతయ్య, ఆంజనేయులు, రామాంజనేయులు, అడ్డు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నందిగామలో ఘనంగా 'కింగ్ ఇరానీ చాయ్' కేంద్ర ప్రారంభోత్సవం!

ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం):

నందిగామ పట్టణంలో విభిన్న రుచులతో కూడిన ఇరానీ చాయ్ కేంద్రం నేడు ఘనంగా ప్రారంభమైంది. నేషనల్ హైవే పక్కన, కింగ్ దాబా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కింగ్ ఇరానీ చాయ్' కేంద్రాన్ని సోమవారం స్థానిక పట్టణ సీఐ పి. శ్రీను ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా నూతన వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించిన కింగ్ దాబా యాజమాన్యం షేక్ మహబూబ్ మరియు ఆయన కుమార్తె జోహారను సీఐ పి. శ్రీను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన వ్యాపార సంస్థ ప్రజల ఆదరణతో మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.?ఈ ప్రారంభోత్సవ వేడుకలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. హైవే పక్కనే సరికొత్త రుచులతో ప్రారంభమైన ఈ చాయ్ కేంద్రం స్థానికులను, ప్రయాణికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.




## వేలేరుపాడు మండలం వసంతవాడలో ఘనంగా పి-4 కార్యక్రమం.. 13 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ





### స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థిక సాధికారత సాధ్యం: ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

### ఇంటి వద్దే ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆసరాగా నిలవాలి......మహిళలకు అండగా కొవ్వాసు జగదీశ్వరి

వేలేరుపాడు:సెప్టెంబర్ 07(ప్రజా వీక్షణం)

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 (పీ-4) కార్యక్రమంలో భాగంగా..ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం వసంతవాడ గ్రామంలో మహిళలకు ఉపాధి బరోసా లభించింది. గ్రామానికి చెందిన 13 మంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో కుట్టుమిషన్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామంలోని మహిళల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా పురోగతి సాధిస్తేనే ఆ కుటుంబాలు, తద్వారా సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు. కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా, మహిళలు తమ స్వశక్తితో ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ కుట్టుమిషన్ల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు తమ ఇంటి వద్దే ఉపాధి పొందుతూ, కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవవచ్చని సూచించారు. ప్రభుత్వం మరియు సంబంధిత సేవా కార్యక్రమాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి



ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వసంతవాడలో కుట్టుమిషన్లు అందుకున్న 13 మంది మహిళలు ఈ అవకాశాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని జగదీశ్వరి ఆకాంక్షించారు. కుట్టుపని ద్వారా సొంతంగా ఉపాధి పొందడమే కాకుండా, భవిష్యత్తులో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె ఆశీర్వదించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళలకు ఉపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు, వారి ఆర్థిక స్వావలంబనకు అవసరమైన ప్రతి ఒక్క సహకారాన్ని అందించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా తమకు ఉపాధి మార్గాన్ని చూపించి, ఆర్థిక భరోసా కల్పించడానికి ముందుకు వచ్చిన కొవ్వాసు జగదీశ్వరికి కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేలా ఈ కార్యక్రమం చేపడటం పట్ల వారు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీ-4 సభ్యులు జగదీష్ సాయి, రాజేంద్ర, పోలవరం నియోజకవర్గం టీడీపీ నాయకురాలు మడకం లక్ష్మి, ఉప్పాటి వెంకట రావు, బొరగం బుజ్జి దొర, కొవ్వాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని విజవంతం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం ఆగదు..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజావిక్షణం



విద్యార్థుల భవిష్యత్తు కోసం మా పోరాటం ఆగదు అని బిజెపి మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఎండి సమీర్, బీజేవైఎం యువ మోర్చా నాయకులు అన్నారు. సోమవారం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ల కోసం అసెంబ్లీ ముట్టడి విజయవంతం అయినది. తదుపరి ఆ నాయకులను అరెస్ట్ చేసి సైఫాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకొని పోవడం జరిగింది. పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ముఖ్యమైనది. అని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. అని ఆయన కోరారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# నందిగామలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం -- 15 వినతులు

స్వీకరణ. నందిగామ, సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం):

నందిగామలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 15 వినతులు మరియు ఫిర్యాదులను స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు: రెవెన్యూ శాఖ-10, విద్యుత్ శాఖ-2, పంచాయతీరాజ్ శాఖ-1, పౌరసరఫరాల శాఖ-1, పోలీస్ శాఖ-1. ఈ సందర్భంగా ఆర్డీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.




# కారును ఢీకొట్టిన డీసీఎం.. ఇద్దరు మృతి

భూత్పూర్ సెప్టెంబర్ 7 ప్రజా విక్షణం





కారు డీసీఎం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండల శివారులోని జాతీయ రహదారి ఎన్ హెచ్ -44 ఫ్లైఓవర్‌పై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మృతుల్లో కారు ప్రయాణికుడు హరీష్‌గౌడ్ (26), డీసీఎం డ్రైవర్ గుజ్జాల శేఖర్ (30) ఉన్నారు. కర్నూలు వైపు వెళ్తున్న కోళ్ల లోడ్ డీసీఎం, కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రతకు కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో హరీష్‌గౌడ్, శేఖర్ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. హరీష్‌గౌడ్ భార్య కళ్యాణికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న భూత్పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి -అడ్వకేట్ కురగంటి రాంబాబు.

నందిగామ, డిసెంబర్ 7 (ప్రజా వీక్షణం):



ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలు నిర్వహించాలని ప్రముఖ అడ్వకేట్ కురగంటి రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన ద్వారా ఉత్సవ కమిటీలకు పలు కీలక సూచనలు చేస్తూ విగ్రహాల ఏర్పాటుకు ముందుగానే సంబంధిత అధికారుల నుండి విధిగా అనుమతులు తీసుకోవాలని, ప్రజలకు మరియు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్నిప్రమాద నివారణ చర్యలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు మరియు అత్యవసర సేవల ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని, యువత, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. డీజేలు, లౌడ్‌స్పీకర్ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలను, నిర్ణీత సమయాలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా అధిక శబ్దాలు చేయరాదని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలు జరుపుకోవాలని, పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలనే ప్రోత్సహించాలని సూచించారు. నిమజ్జన సమయంలో చెరువులు, కాలువలు, ఇతర జలవనరులు కలుషితం కాకుండా అధికారుల సూచనలు పాటించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలందరినీ ఐక్యంగా నిలిపే గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలని, భక్తిభావంతో పాటు సామాజిక బాధ్యతను పాటిస్తూ పండుగను ప్రశాంతంగా, సంతోషంగా నిర్వహించాలని ఆయన కోరారు.

# టి. నర్సాపురం మండలం ఏపుకుంటలో కల్నేడీ రాంబాబు మరియు చింతలపూడి నవీన్ ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ..







## పవన్ కళ్యాణ్, చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాలనపై ప్రశంసల జల్లు

టి. నర్సాపురం మండలం, సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం పరిధిలోని ఏపుకుంట సచివాలయం వద్ద నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అత్యంత కోలాహలంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి జాప్యానికి తావులేకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా చేరువ చేయడమే లక్ష్యంగా కూటమి నాయకులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇంతవరకు పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్న అర్హులైన నూతన దరఖాస్తుదారుల నుండి సచివాలయంలో దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఏ ఒక్క అర్హుడూ సంక్షేమ పథకాలకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు దరఖాస్తుల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్నేడీ రాంబాబు మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు సీ. హెచ్. నవీన్ సంయుక్తంగా ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు సీ. హెచ్. నవీన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజల కష్టాలను కళ్లారా చూసిన నాయకుడు, ప్రజా సమస్యల పరిష్కారమే ఊపిరిగా పనిచేస్తున్న నిబద్ధత కలిగిన జనసేనాని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ప్రతీ పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని నవీన్ పేర్కొన్నారు. అలాగే, స్థానిక అభివృద్ధికి నిరంతరం పరితపిస్తున్న పోలవరం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురించి ప్రస్తావిస్తూ.. మన పోలవరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేస్తున్న మన ప్రియతమ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారంతో ఏపుకుంట సచివాలయ పరిధిలో ప్రతీ సంక్షేమ ఫలం అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా చేరువవుతోందని ప్రశంసించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కల్నేడీ రాంబాబు ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ పాలనా వైభవాన్ని, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అసలైన అభివృద్ధి, సంక్షేమాలకు శ్రీకారం చుట్టే స్వర్ణయుగం మళ్లీ ప్రారంభమైందని, దీనికి ప్రధాన కారణం మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవమేనని కొనియాడారు. అపర చాణక్యులు, పేదల సంక్షేమమే ప్రాణంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడుతూనే, మరోవైపు సంక్షేమాన్ని ఏమాత్రం విస్మరించకుండా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. అలాగే, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, భవిష్యత్తుకు భరోసానిచ్చేలా అహర్నిశలు శ్రమిస్తున్న యువనేత, మంత్రి నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువతకు అండగా నిలుస్తూ, డిజిటల్ మరియు పారదర్శక పాలనను అందిస్తున్న నారా లోకేష్ దూకుడు రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా అభివృద్ధికి ఊతమిస్తోందని ప్రశంసించారు. ఇక మన ప్రాంత సర్వముఖ అభివృద్ధికి అండగా నిలుస్తూ ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ సేవలను కొనియాడుతూ.. ఎంపీ పుట్టా మహేష్ మన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ స్థాయి వరకు ప్రయత్నిస్తూ, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తీసుకొస్తూ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వారి నాయకత్వంలో మన ప్రాంతం అన్ని రంగాల్లో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చెందుతుందని రాంబాబు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్హులైన వారందరూ పెన్షన్ల కోసం సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని, ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని నాయకులు భరోసా కల్పించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో స్థానిక కూటమి నాయకుల సమష్టి కృషి ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఏపుకుంట సచివాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కదలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఏపుకుంట తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు భూషిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వర రావు, సాయిల ప్రసాద్, కాల్నేడీ నారాయణ రావు, సంక్రాంతి సతీష్, ఇస్త్రీనా వీరబాబు తదితరులు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో తమ వంతు కీలక పాత్ర పోషించారు. గతంలో మాదిరిగా ఎలాంటి సిఫారసులు, లంచాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా సచివాలయాల ద్వారా నేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్న ఈ సేవల పట్ల ప్రజలు ప్రభుత్వానికి, ప్రత్యేకించి స్థానిక కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంతో సచివాలయ ప్రాంగణమంతా కూటమి శ్రేణుల ఉత్సాహపూరిత నినాదాలతో సందడిగా మారింది.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ముందడుగు

- ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఏఏఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం
- రన్‌వే విమానాల అప్రోచ్ ఫన్నెల్ నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం
- రైల్వే లైన్ వల్ల కలిగే సాంకేతిక అంశాలపై ప్రత్యేక పరిశీలన
- సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7(ప్రజా వీక్షణం):



జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు గుర్తించిన ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుని మొదటి రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత స్థల విస్తీర్ణం భౌగోళిక పరిస్థితులు రన్‌వే ఏర్పాటుకు అనుకూలత విమానాల రాకపోకలకు అవసరమైన అప్రోచ్ ఫన్నెల్ నైట్ ల్యాండింగ్ భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను అధ్యయనం చేసింది.
జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన సర్వే సాంకేతిక అంశాల పరిశీలన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఏఏఐ సాంకేతిక బృందం సమావేశమై ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం, ఏటిఆర్-72 తరహా విమానాలతో పాటు పెద్ద ఎయిర్‌బస్ ఏ320/ఏ321 విమానాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది. పెద్ద విమానాల రాకపోకలకు అనుగుణంగా సుమారు 2,500 నుంచి 2,700 మీటర్ల రన్‌వే అవసరమయ్యే అవకాశాలను సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూమి భవిష్యత్ విస్తరణకు అవకాశాలు నైట్ ల్యాండింగ్‌కు అవసరమైన సదుపాయాలు భద్రతా పరికరాలు తదితర అంశాలపై కూడా అధ్యయనం చేస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతానికి సమీపంలో ఉన్న విద్యుదీకరించిన బొగ్గు రవాణా రైల్వే లైన్ కూడా సాంకేతిక బృందం పరిశీలనలో ప్రధాన అంశంగా నిలిచింది. రైల్వే మార్గం విమానాల అప్రోచ్ ఫన్నెల్ పరిధిలోకి వచ్చే అవకాశాల నేపథ్యంలో దాని వల్ల ఏర్పడే సాంకేతిక ప్రభావాలను పరిశీలిస్తున్నారు. అవసరమైతే 'షీల్డింగ్' ప్రక్రియ ద్వారా సాంకేతిక అవరోధాన్ని అధిగమించే అవకాశాలను కూడా పరిశీలించడంతో పాటు రైల్వే శాఖ నుంచి అవసరమైన ఎన్‌ఓసీ పొందే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. పరిశీలనలో భాగంగా సంబంధిత అధికారులు సర్వే నంబర్లు భూమి విస్తీర్ణం రెవెన్యూ మ్యాపులు భౌగోళిక కోఆర్డినేట్లు స్థల హద్దులు అప్రోచ్ రోడ్లు రెవెన్యూ సాంకేతిక రికార్డులను సిద్ధంగా ఉంచి ఏఏఐ బృందానికి అందుబాటులో ఉంచారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలిస్తూ రికార్డులతో సరిపోల్చి బృందం సాంకేతిక అధ్యయనం నిర్వహిస్తోంది. విమానాశ్రయంతో జిల్లా అభివృద్ధి...ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పారిశ్రామిక వాణిజ్య పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఏఏఐ సాంకేతిక బృందం నిర్వహిస్తున్న పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. అవసరమైన రెవెన్యూ సర్వే సాంకేతిక సమాచారాన్ని సిద్ధంగా ఉంచి బృందం క్షేత్రస్థాయి పరిశీలన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు మొదటి రోజు ప్రతిపాదిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించగా రెండో రోజు కూడా షెడ్యూల్ ప్రకారం మిగిలిన ప్రాంతాలు సాంకేతిక అంశాలను బృందం పరిశీలించనుంది. మొత్తం పరిశీలన అనంతరం టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించి విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ పర్యటనలో సంబంధిత రెవెన్యూ సర్వే ఇంజినీరింగ్ ఇతర శాఖల అధికారులు ఏఏఐ సాంకేతిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 7(ప్రజా వీక్షణం):

ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రజల నుంచి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు సంక్షేమ పథకాలు ఉపాధి పింఛన్లు గృహాలు మౌలిక వసతులు సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# 121 ఏళ్ల విశ్వసనీయతకు ప్రతీక.. బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ప్రజలతో మమేకమై.. స్నేహపూర్వక సేవలే లక్ష్యంగా ముందుకు

### పెంటపాడు శాఖలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం)

ప్రజల విశ్వాసమే పునాదిగా.. సేవలే ధ్యేయంగా బ్యాంకింగ్ రంగంలో 121 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజలకు మరింత చేరువగా సేవలందించేందుకు కృషి చేస్తోందని పెంటపాడు శాఖ మేనేజర్ అజారుద్దీన్ తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా 121వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పెంటపాడు శాఖలో ఖాతాదారులకు ప్రత్యేక అవగాహన సదస్సును ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ 121 ఏళ్లుగా ప్రజలతో మమేకమై, వారి అవసరాలను అర్థం చేసుకుంటూ స్నేహపూర్వక బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 5,333 శాఖల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ, సుమారు రూ.17.6 లక్షల కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి కూడా బ్యాంకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వ్యాపార అభివృద్ధికి వ్యాపార రుణాలు, గృహ నిర్మాణానికి గృహ రుణాలు, వ్యక్తిగత అవసరాలకు వ్యక్తిగత రుణాలు, రైతుల కోసం వ్యవసాయ రుణాలు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు అవసరమైన రుణాలను కూడా బ్యాంకు ద్వారా అందిస్తున్నామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బ్యాంకు అందిస్తున్న వివిధ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.అనంతరం 121వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్ అశోక్ మిత్ర, రుణ విభాగం మేనేజర్ నిరూపమ, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.




# వినాయక చవితి అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలి

## బీజేపీ జనతా వారధి ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం

చీరాల : సెప్టెంబర్ 7 ( ప్రజా వీక్షణం )

చీరాల డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేసి,ఉత్సవ కమిటీలకు అనవసర ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ జనతా వారధి ఆధ్వర్యంలో చీరాల ఆర్డీఓకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మువ్వల వెంకటరమణారావు,తడవర్తి చంద్ర మరియు డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ.....పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్న ఉత్సవ కమిటీలకు 48 గంటల్లోగా అనుమతులు మంజూరు చేసేలా,పోలీస్, రెవెన్యూ,మున్సిపల్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అనుమతులను సింగిల్ విండో విధానంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ప్రతి దరఖాస్తుకు ట్రాకింగ్ ×ణ, అనుమతి నిరాకరణకు స్పష్టమైన లిఖితపూర్వక కారణాలు, జిల్లా వ్యాప్తంగా ఏకరీతి మార్గదర్శకాలు, అనధికారిక వసూళ్ల నివారణ, ఊరేగింపు--నిమజ్జనానికి ముందస్తు ప్రణాళిక, ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా భద్రత, ట్రాఫిక్, అగ్నిమాపక, విద్యుత్, శబ్ద కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు పాటిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా అధికారులు సహకరించాలని బీజేపీ జనతా వారధి కోరింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,మువ్వల వెంకట రమణా రావు డా.తాడివలస దేవరాజు,కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు,క్షత్రియ సుహాసిని,సయ్యద్ షబీరా,కాకుమాను సుబ్బారావు,తడవర్తి చంద్ర , గోలి మల్లికార్జున రావు , తెల్లాకుల అయ్యప్ప,లక్కాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# అసెంబ్లీ నిబంధనలు ఉల్లంఘించి బీఆర్ఎస్ నేతల అనుచిత ప్రవర్తన..

## బీజేపీ--బీఆర్ఎస్ రాజకీయ కుమ్మక్కు మరోసారి బహిర్గతం..

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా వీక్షణం




అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరు పూర్తిగా అనుచితమని, అసెంబ్లీకి సంబం ధించిన నిబంధనలు, విధివిధానాలను ఉల్లంఘిస్తూ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించడానికి తీవ్రంగా ఖండిస్తు న్నానని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూ దన్ రెడ్డి, తెలిపారు.అసెంబ్లీ ప్రాంగణం లోకి ప్రవేశించే సమయంలో ప్రతి ఒక్క రూ సభా నియమ నిబంధనలు, భద్రతా విధానాలను తప్పనిసరిగా పాటిం చాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు టీ-షర్టులపై వివాదాస్ప ద పదాలను ప్రదర్శిస్తూ అసెంబ్లీ ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడం నిబంధనలకు విరుద్ధమనిఆయన అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ నిరసన పేరుతో అసెంబ్లీ నిబంధనలను ఉల్లంఘించడం, సభా ప్రాంగణంలో గందరగోళం సృష్టించడం మాత్రం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడం, అసెంబ్లీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించడం, ప్రజల్లో గందరగోళం సృష్టించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు, బీఆర్ఎస్ అనుసరిస్తున్న ఈ అనుచిత విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాననిఆయన తెలిపారు.అదేవిధంగా బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని, బయటకు వేర్వేరు పార్టీలుగా కనిపించినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించే విషయంలో రెండింటి తీరు ఒకేలా ఉందని జియంఆర్ విమర్శించారు.బీజేపీ అంటే బీఆర్ఎస్.. బీఆర్ఎస్ అంటే బీజేపీ అన్నట్టుగా వ్యవహరిస్తూ, రెండు పార్టీలు కుమ్మక్కై ప్రజాప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రభుత్వంపై బురదజల్లేందుకు కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయనిఆయన ఆరోపించారు.చట్టాన్ని, అసెంబ్లీ నియమాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే నిరసనలు, రాజకీయ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ సూచించారు.

# బాపట్లలో ఒక్కసారిగా గాలి వాన బీభత్సం

బాపట్ల : సెప్టెంబర్ 7 ( ప్రజా వీక్షణం )



బాపట్ల పట్టణంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.నల్లటి మేఘాలు కమ్ముకు ని బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం సుమారు గంటపాటు దంచికొట్టింది. ఆకస్మికంగా కురిసిన వర్షంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారు లపై వర్షపు నీరు నిలిచి జలమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందు లు ఏర్పడ్డాయి. ప్రధాన రహదారులపై కూడా వర్షపు నీరు నిలవడంతో వాహ నాల రాకపోకలు నెమ్మదించాయి.గాలి వాన తీవ్రతకు జాతీయ రహదారి 216ఏపై బాపట్ల కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ సమీపంలో, సూర్యలంక, ఒంగోలు, నెల్లూరు, చెన్నై మార్గాల దూరాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న అధికారులు, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించారు. అనంతరం కుప్పకూలిన హోర్డింగ్‌ను తొలగించే చర్యలు చేపట్టారు.అదృష్టవశాత్తూ హోర్డింగ్ కూలిన సమయంలో ఆ ప్రాంతంలో వాహనాలు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పెద్దగా ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. ఆకస్మికంగా వీచిన ఈదురుగాలులు, భారీ వర్షంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. వర్షం, గాలులు కొనసాగుతున్న సమయంలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# పేదల కళ్లలో వెలుగులు నింపిన సేవా హస్తాలు

## పట్టెంపాలెంలో 75 మందికి ఉచిత కళ్లజోళ్ల పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు

తాడేపల్లిగూడెం ప్రతినిది, సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం)

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు కొనియాడారు. తాడేపల్లిగూడెం మండలం పట్టెంపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కంటి సమస్యలతో బాధపడుతున్న 75 మంది పేదలకు ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య సేవా సంస్థ వ్యవస్థాపకులు దాట్ల ఆంజనేయ రాజు, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు ఎం.ఎస్. రాజు సౌజన్యంతో, 'ఆత్మబంధువులం సేవా సంఘం' ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దృష్టిలోపాలతో బాధపడుతున్న 75 మందిని వైద్యులు గుర్తించారు. వారికి అవసరమైన కళ్లద్దాలను సిద్ధం చేయించి కర్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. దీంతో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పలువురు పేదలకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదరికం కారణంగా కంటి సమస్యలకు సరైన వైద్యం చేయించుకోలేని వారికి ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తూ నిస్వార్థ సేవలు అందిస్తున్న సేవా సంస్థల నిర్వాహకులను అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మబంధువులం సేవా సంఘం ప్రతినిధి, వి.కె. పవర్ తరఫున ఎన్. అచ్యుతరామయ్య, సేవా సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



# 7వ విడతలో 251 చోరీ మొబైల్స్ రికవరీ..

## బాధితులకు అందజేసిన బాపట్ల పోలీసులు



బాపట్ల : సెప్టెంబర్ 07 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా పోలీసులు మరోసారి తమ ప్రతిభను చాటారు.7వ విడతలో 251 చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్,ఐపీఎస్ ఆధ్వర్యంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యేక బృందాలతో ట్రాక్ చేసి ఈ ఫోన్లను రికవరీ చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు ఫోన్లను అందజేశారు.ఇప్పటివరకు 7 విడతల్లో వేలాది ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం పట్ల ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

# కాలుష్య పరిశ్రమలపై ఉక్కుపాదం

(హెచ్. ప్రతాప్)

పరిశ్రమలు రావాలి.. పెట్టుబడులు పెరగాలి.. ఉపాధి అవకాశాలు విస్తరించాలి. కానీ ఇవన్నీ ప్రజల ప్రాణవాయువును పణంగా పెట్టి జరగకూడదు. ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు అవసరమే అయినా, పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ గాలిలోకి విషపూరిత ఉద్గారాలను వదిలే యూనిట్లపై కఠిన చర్యలు తప్పనిసరి. ఈ విషయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తాజాగా నాలుగు పరిశ్రమలపై చర్యలు తీసుకున్నట్లు వెలువడిన వార్త మరోసారి పారిశ్రామిక కాలుష్యంపై దృష్టిని మళ్లించింది.కాలుష్య నియంత్రణ నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై నోటీసులతో సరిపెట్టకుండా అవసరమైతే కార్యకలాపాలను నిలిపివేయడం, విద్యుత్ సరఫరా నిలిపివేయించడం వంటి చర్యలు తీసుకోవాలి. గతంలో తీసుకున్న చర్యలు కూడా సమస్య తీవ్రతను వెల్లడిస్తున్నాయి. 2024 జనవరి నుంచి 2025 అక్టోబరు వరకు రాష్ట్రంలో 2,069 పరిశ్రమలను పరిశీలించగా, 1,234 యూనిట్లకు నోటీసులు జారీ అయ్యాయి. ఏకంగా 305 పరిశ్రమలను మూసివేయాల్సి వచ్చింది. అదే సమయంలో 501 అత్యధిక కాలుష్యకారక పరిశ్రమల ఉద్గారాలను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మండలి తెలిపింది. కాలుష్య గణాంకాలు కూడా అప్రమత్తం చేస్తున్నాయి. హైదరాబాద్‌లో వార్షిక సగటు ప్రావీ2.5 స్థాయి 2020లో 34.7 మైక్రోగ్రాములు ఉండగా, 2021లో 39.4, 2022లో 42.4, 2023లో 39.9, 2024లో 30.6, 2025లో 33.3 మైక్రోగ్రాములుగా నమోదైంది. స్థాయిల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, నగర ప్రజలు స్వచ్ఛమైన గాలికి ఇంకా దూరంగానే ఉన్నారు. దేశవ్యాప్తంగా కూడా పరిస్థితి భిన్నంగా లేదు. ప్రావీ2.5 సగటు 2020లో 51.9 మైక్రోగ్రాముల నుంచి 2021లో 58.1కు పెరిగింది. ఆ తర్వాత 2022లో 53.3, 2023లో 54.4, 2024లో 50.6, 2025లో 48.9కు తగ్గింది. తగ్గుదల కనిపిస్తున్నా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన వార్షిక మార్గదర్శక పరిమితి కేవలం 5 మైక్రోగ్రాములు మాత్రమే. అంటే భారత్‌లో నమోదవుతున్న సగటు స్థాయిలు ఇంకా ఆరోగ్య పరంగా తీవ్ర ఆందోళన కలిగించే స్థాయిలోనే ఉన్నాయి. పారిశ్రామిక కాలుష్యం ఒక్కటే నగర వాయు కాలుష్యానికి కారణం కాదు. వాహనాల పొగ, నిర్మాణ కార్యకలాపాల నుంచి వెలువడే ధూళి, రహదారులపై పేరుకుపోయే దుమ్ము, చెత్త దహనం కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయినప్పటికీ పరిశ్రమల విషయంలో నిర్లక్ష్యానికి తావులేదు. ముఖ్యంగా నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న యూనిట్లపై నిరంతర తనిఖీలు అవసరం.ప్రతి పరిశ్రమలో కాలుష్య నియంత్రణ పరికరాలు సమర్థంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది తనిఖీ చేయాలి. ఉద్గారాల ప్రత్యక్ష సమాచారాన్ని పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా సేకరించి, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. పదేపదే తప్పు చేసే పరిశ్రమలకు భారీ పర్యావరణ పరిహారం, కార్యకలాపాల నిలిపివేత, అనుమతుల రద్దు వంటి చర్యలు తప్పనిసరి.పరిశ్రమలకు ప్రభుత్వం వ్యతిరేకం కాదు.. కాలుష్యానికి మాత్రం కచ్చితంగా వ్యతిరేకంగా ఉండాలి. పెట్టుబడులు, ఉపాధి, పారిశ్రామిక ప్రగతి ఎంత ముఖ్యమో ప్రజల ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి అంతకంటే ముఖ్యం. తాజాగా తీసుకున్న కఠిన చర్యలు మిగతా కాలుష్యకారక పరిశ్రమలకు హెచ్చరికగా మారాలి. అభివృద్ధి వేగం పెరగాలి.. కానీ ప్రజల ఊపిరిని మూల్యంగా చెల్లించే అభివృద్ధి మాత్రం వద్దు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టి రైతులను కాపాడాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవరకద్ర బీఆర్ఎస్ నేతలు..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజావిక్షణం

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు నిరసన మరియు సోమవారం దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల రైతులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని కోయిల్ సాగర్ పరివాహక ప్రాంత గ్రామాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాగానే భారీ టిప్పర్ ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిపారు. కోయిల్ సాగర్ ఆయకట్టు కింద ఉన్న వివిధ గ్రామాల చెక్ డ్యామ్ ల నుండి అతివేగంగా వాహనాలు నడుపుతూ ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. చెక్ డ్యామ్ లను ధ్వంసం చేసి మరీ ఇసుకను అక్రమంగా తరలించడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గి ఆయకట్టు కింద ఉన్న రైతుల పొలాల్లో ఉండే బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని, రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా కారణంగా భారీ టిప్పర్లు, బెంజ్ లారీ ల నుండి వచ్చే శబ్దాలతో ఆయా గ్రామాల్లోని స్థానికులు, పిల్లలు నిద్రాభంగంతో మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేయగా టిప్పర్, బెంజ్ లారీల యజమానులు కక్షగట్టి స్థానికులపై వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాను నిషేధించి రక్షణ కల్పించాలని ప్రజావాణిలో అధికారులను కోరారు.అంతకుముందు రైతులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జిలు ధరించి నియోజకవర్గ కేంద్రంలో నిరసన తెలియజేస్తూ స్థానిక ఎంపిడివో కార్యాలయం వరకు ర్యాలీగావెళ్లి ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు.ఈ కార్యక్రమం లో మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు కొండా భాస్కర్ రెడ్డి, మున్నూరు బాల్ రాజ్, దొబ్బలి ఆంజనేయులు, కొండా రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, రమేష్ గౌడ్, రాధా కృష్ణ, రాం దాసు, కొండల్, హస్నొద్దీన్, మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి మరియు రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఆవరణలో మహిళా పోలీసుల ముందు హరీష్ రావు అర్ధనగ్న ప్రదర్శనలు చేయడము సిగ్గుచేటు..

దేవరకద్ర శాసన సభ్యులు జిఎంఆర్..

దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా వీక్షణం

అసెంబ్లీ ఆవరణలో మహిళ పోలీసుల ముందు బి ఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అర్ధ నగ్న ప్రదర్శన చేయడము చాలా సిగ్గుచేటుగా ఉన్నదని స్థానిక మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ ముందు విధంగా చేయడం చాలా విడ్డూరంగా ఉన్నది అని అన్నారు. తదుపరి ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తికి అసెంబ్లీకి ఎలా రావాలో కూడా తెలియదా? అని ఆయన అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా ఉండి ఇలాంటి అమానుష, అమర్యాదకర ప్రవర్తన ఏంటి సభ సజావుగా సాగాలంటే ప్రతిపక్షం కూడా సహకరించాలి.అసెంబ్లీ సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేస్తాం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చించడానికి కదా! అని ఆయన అన్నారు.కానీ ప్రజా సమస్యలపై చర్చించాల్సిన విలువైన సభా సమయాన్ని వృథా చేస్తూ, పదేపదే గందరగోళం సృష్టించడం చూస్తుంటే...వీళ్లకు రాష్ట్ర ప్రజల పట్ల ఏమాత్రం బాధ్యత ఉందా అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది. అని ఆయన చెప్పారు.ఎంతసేపూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నమే తప్ప... ప్రజల సమస్యలపై చర్చించాలనే చిత్తశుద్ధి ఎక్కడ? ఉంది అని ఆయన అన్నారు ఇక నిన్న ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ మీకు ఇచ్చిన దిశా నిర్దేశం ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు.అసెంబ్లీ స్పీకర్ పట్ల అందులోనూ ఒక దళిత ప్రజాప్రతినిధి పట్ల అమర్యాదగా వ్యవహరిస్తూ అనుచిత పదజాలం ఉపయోగించడం ఏంటి అంతేకాదు... డీసీపీ స్థాయి పోలీసు అధికారిని “అరేయ్.. ఒరేయ్” అంటూ సంబోధించడం!ఇదేనా ప్రజా ప్రతినిధుల సంస్కారం ఇదేనా బి ఆర్ ఎస్ రాజకీయ సంస్కృతి ఇదేనా ప్రజా స్వామ్యంపై మీకు ఉన్న గౌరవం? ఇదేనా అని ఆయన అన్నారు .అధికారానికి దూరమైతే తట్టుకోలేక ప్రజాస్వామ్య వ్యవస్థలనే అవమానించే స్థాయికి దిగజారుతున్నారా అని ఆయన ప్రశ్నించారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చర్యలకు కేసీఆర్ బాధ్యత వహించాలి.కేసీఆర్ వెంటనే రాజీనామా చేసి ప్రజలకు సమాధానం చెప్పాలి. అని ఆయన తెలిపారు.అసెంబ్లీ ఉన్నది ప్రజల కోసం... రాజకీయ డ్రామాల కోసం కాదు!ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ఉనికి కోసం చేసే ఈ డ్రామాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు అని ఆయన అన్నారు.




# చీరాల పట్టణంలోని ఆదినారాయణపురంలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

బాపట్ల : సెప్టెంబర్ 7 ( ప్రజా వీక్షణం )




చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదినారాయణపురంలో ఆదివారం నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా వృద్ధురాలి పట్ల సీఐ శశి కుమార్ వ్యవహరించిన తీరుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న విషయం బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ దృష్టికి వచ్చింది. జిల్లా ఎస్పీ తక్షణం స్పందించి ఈ సంఘటనపై చీరాల ఎస్.డి.పి.ఓ ఎం.డి. మొయిన్ ను విచారణకు ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ది:06.09.2026 నాడు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదినారాయణపురంలో నాటుసారా తయారీ, గంజాయివిక్రయం వినియోగం రూపుమాపుటకు గాను చీరాల రెండవ పట్టణ సీఐ శశికుమార్ సిబ్బందితో ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా పేరం విజయ్.. కార్తీక్ అను వారిపై క్రిమినల్, నాటు సారా, గంజాయి అమ్మకం కేసులు ఉన్నందున వారి ఇల్లు ,పరిసరాలను తనిఖీ చేయుటకు సిఐ వారి సిబ్బంది వెళ్లడం జరిగింది.అందుకు ఆ ఇంటిలోని వృద్ధ మహిళ తనిఖీలకు వెళ్లిన పోలీసులకు సమాచారం ఇచ్చుటకు నిరాకరించి తనిఖీలకు సహకరించకపోవడం వలన సిఐ దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం.ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ తక్షణం సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణ నివేదిక వచ్చిన అనంతరం తదుపరి శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ప్రధాని మోదీ పాలనకు 25 ఏళ్లు.. సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి బీజేపీ

## ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు ‘సేవా సంకల్ప అభియాన్’

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి పిలుపు

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం)

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం, ఆయన ప్రజా జీవితంలో 25 ఏళ్ల పరిపాలనను పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు ‘సేవా సంకల్ప అభియాన్’ను గ్రామ గ్రామాన, వాడవాడలా విస్తృతంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మాగంటి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అధ్యక్షత వహించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం, సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సేవా సంకల్ప అభియాన్ రాష్ట్ర ఇన్‌చార్జి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారని, ఆయన జన్మదినం, 25 ఏళ్ల ప్రజాజీవితాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. బూత్ స్థాయి నుంచే సేవా కార్యక్రమాలు సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మొత్తం 11 కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దయాకర్‌రెడ్డి తెలిపారు. వీటిలో రెండు రాష్ట్రస్థాయి కార్యక్రమాలు కాగా, మిగిలిన కార్యక్రమాలను మండల, బూత్ స్థాయి వరకు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు ప్రజలకు కార్యక్రమాల ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ‘ఆశీర్వాద జ్యోతి’ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. సేవా సంకల్పఅభియాన్‌లో నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని వివరించారు. జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు నిర్దేశించిన మేరకు సేవా సంకల్ప అభియాన్‌ను జిల్లా అంతటా విజయవంతంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి రేలంగి శ్రీదేవి, ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం, 25 ఏళ్ల ప్రజాజీవితాన్ని పురస్కరించుకుని ప్రజా, సామాజిక సేవా కార్యక్రమాలను నెల రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ముళ్లపూడి రేణుక మాట్లాడుతూ గ్రామాలు, వార్డులు, బూత్ స్థాయిల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. అనంతరం దయాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాయిత సురేంద్ర, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి నార్నె తాతాజీ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తోట గంగరాజు, అధికార ప్రతినిధి ఉన్నమట్ల కబర్ది, జిల్లా ప్రధాన కార్యదర్శులు వినోద్ వర్మ, దత్తు ప్రసాద్, పెరిచర్ల సుభాష్‌రాజు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ, కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, తాడేపల్లిగూడెం రూరల్ మండల అధ్యక్షులు సమయమంతుల కాశి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్..!

అమరావతి,సెప్టెంబర్7( ప్రజా వీక్షణం ):

తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులకు, కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శాఖ తీపి కబురు అందించింది. కర్ణాటకలోని శివమొగ్గ టౌన్ నుండి బెంగళూరు మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతికి నూతన ‘వందే భారత్ ఎక్స్‌ప్రెస్’ రైలును ప్రారంభించాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఓ ఎంపీ అభ్యర్థన మేరకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది. ఈ ప్రతిపాదనతో ఏపీలో మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. శివమొగ్గ పట్టణం, తిరుపతి మధ్య బెంగళూరు మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అభ్యర్థనకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది. ఈ సర్వీసు కోసం అధికారిక ప్రతిపాదనను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం.తిరుపతి నుంచి రైలు అనుసంధానాన్ని విస్తరించి, మెరుగుపరచాలన్న ఎంపీ అభ్యర్థన మేరకు నైరుతి రైల్వే రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో ఈ ప్రతిపాదనను చేర్చారు. ఈ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకున్నందుకు రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈఓకు గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మిగిలిన లాంఛనాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, త్వరలోనే ఈ సేవను ప్రారంభించాలని అధికారులను కోరారు.ప్రతిపాదిత రైలు తిరుపతి, శివమొగ్గ, బెంగళూరు మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని, తద్వారా యాత్రికులకు, అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, ఇతర ప్రయోజనాల కోసం ప్రయాణించే ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ, బెంగళూరు పరిసర ప్రాంతాల నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
08 మంగళవారం సెప్టెంబర్ 2026
9
www.prajaveekshanam.in

# గణేష్ మండప నిర్వాహకులతో సమగ్ర సమన్వయ సమావేశం.. జిల్లా ఎస్పీ నితికా పంత్...





కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహిద్దాం. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలు, సంప్రదాయాలు, సమైక్యతతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ మండప నిర్వాహకులతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ గణేష్ మండప నిర్వాహకులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.

**జిల్లా ఎస్పీ సూచనలు:**

నిబంధనలకు అనుగుణంగా డీజే ఽ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి. ప్రతి గణేష్ మండపం వద్ద 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో "గణపతి దీక్ష" తీసుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్మాణంలో నాణ్యమైన, మన్నికైన వస్తువులను మాత్రమే వినియోగించాలి. విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన వైర్లు,విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. గణపతి మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత మైక్, సౌండ్ సిస్టమ్,డీజెలకు వినియోగించరాదు. మండపాల వద్ద టపాసులు, జూదం, లక్కీ డ్రాలు, బలవంతపు చందాలు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావివ్వరాదు. ఎవరూ మద్యం సేవించి మండపాల వద్దకు రాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అగ్ని ప్రమాదాల నివారణకు నీరు, ఇసుక తదితర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం కనిపించినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112కు సమాచారం అందించాలి. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మండప నిర్వాహకులు,భక్తులు మరియు ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు ఆసిఫాబాద్ డిఎస్పి అశోక్, కాగజ్ నగర్ డిఎస్పి వాహిదుద్దిన్,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు

# పట్టుబడిన రాయితీ బియ్యం అప్పగింత..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆపరేషన్ సతర్క్ లో భాగంగా రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో గత 10 రోజుల నుండి కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ లో వివిధ రైళ్లలో తనిఖీలు నిర్వహించి పట్టుకున్న ప్రభుత్వ రాయితీ (రేషన్) బియ్యాన్ని రెవెన్యూ ఎన్ ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజ్ కుమార్ కు అందజేయడం జరిగింది. ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 131 బస్తాల బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకోగా వీటి మొత్తం బరువు సుమారు 46 క్వింటాళ్లు కాగా, అంచనా విలువ 1,97,800/- (రూపాయలు ఒక లక్ష తొంభై ఏడు వేల ఎనిమిది వందలు మాత్రమే) ఉంది. రెండు వాహనాల్లో ఈ బియ్యాన్ని స్థానిక ఎం.ఎల్. ఏస్ పాయింట్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మీణా, ఇన్స్పెక్టర్, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ కాగజ్‌నగర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాల బాలురకు ఏకరూప దుస్తుల పంపిణీ..

## గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## -- డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అన్నారు. కాగజ్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురను సందర్శించిన సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ, డీఆర్‌డీఏ ఏపీడీ బానోత్ దత్తారంతో కలిసి పాఠశాలలో చదువుతున్న 220 మంది గిరిజన విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని 46 గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక జత ఏకరూప దుస్తులను అందజేస్తున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 9,200 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారి విద్యాభివృద్ధి, ఆరోగ్యం, వసతి, భోజనం, దుస్తులు తదితర అన్ని అవసరాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారుగిరిజన విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జాదవ్ అంబాజీ విద్యార్థులకు సూచించారు. ఏకరూప దుస్తులు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ టీ డబ్ల్యూ ఓ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ శాస్త్రి,ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ ఆత్రం రామ్ కిషన్,సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం గెలుపే లక్ష్యం

## జనసేన బలంగా ఉన్న స్థానాలను గుర్తించి వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి

## కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం)



స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాలను గుర్తించి, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయమే లక్ష్యంగా ఖసమష్టిగా పనిచేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు పార్లమెంటు నిర్వహించిన ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ జనసేన పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలను, సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను పార్టీ అధిష్ఠానం తనకు, ఇతర కమిటీ సభ్యులకు అప్పగించిందని తెలిపారు. ఇదే స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రథమ సమావేశమని చెప్పారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ఎక్కడ బలంగా ఉందో గుర్తించి, ఆయా స్థానాల్లో పోటీ చేయాలన్నది ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఏలూరు కార్పొరేషన్‌తో పాటు జంగారెడ్డిగూడెం, నూజివీడు మున్సిపాలిటీల్లో పార్టీ బలాబలాలను అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రతి డివిజన్, వార్డు స్థాయిలో పార్టీ బలం, జనాభా, ఆశావహుల వివరాలను సేకరిస్తున్నామని, ఆయా వివరాలను పార్టీకి సమర్పిస్తామని చెప్పారు. రిజర్వేషన్లు ఇంకా పూర్తిగా ఖరారు కానందున ఏ డివిజన్‌లో ఎవరు, ఏ వార్డులో ఎవరు పోటీ చేయాలనే దానిపై ప్రస్తుతం ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాతే అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వస్తుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా పార్టీ అధిష్ఠానానిదేనని, ఎవరికి పోటీ చేసే అవకాశం ఇస్తామనే హామీని తాము ఇవ్వలేమని బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. ఎవరు పోటీ చేయాలి, ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనే అంశాలను పార్టీ కో ఆర్డినేషన్ కమిటీ నిర్ణయిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయం కీలకమన్నారు. మూడు పార్టీల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిశీలించి కో ఆర్డినేషన్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని, ఆ నిర్ణయానికి మూడు పార్టీలు కట్టుబడి ఉండాల్సి ఉంటుందని చెప్పారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకుని మూడు పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ప్రాంతంలో ఒక పార్టీ బలంగా ఉందని మాత్రమే కాకుండా, స్థానిక పరిస్థితులు, గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 2019 ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చిన వారితో పాటు, కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన వారి సేవలను కూడా గుర్తిస్తామని చెప్పారు. ఆశావహులకు ఎన్నికల సమయంలో బాధ్యతలు అప్పగించి, వారి సామర్థ్యాన్ని పరిశీలించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల్లో ఎవరు సమర్థవంతంగా పనిచేయగలరో తెలుసుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఏలూరు కార్పొరేషన్ మేయర్ పదవి కీలకమైనదని, అందువల్ల పలువురు ఆశావహులు ఆ పదవిని కోరుకోవడం సహజమేనన్నారు. అయితే మేయర్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో తాను వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదని, తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు, మూడు పార్టీల మధ్య విభేదాలపై జరుగుతున్న ప్రచారాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కో ఆర్డినేషన్ కమిటీ తీసుకునే నిర్ణయాన్ని అమలు చేయడమే తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన బలాన్ని గుర్తించి, విజయం సాధించడమే లక్ష్యంగా మూడు పార్టీల సమన్వయంతో ముందుకు సాగుతామని బొలిశెట్టి శ్రీనివాస్ వివరించారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి కుటుంబానికి న్యాయం: హామీతో తాత్కాలికంగా వీడిన దీక్షా ఉద్రిక్తత

నందిగామ, సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం):




ఎన్టీఆర్ జిల్లా నందిగామ రైతుపేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కొత్త స్వరూపారాణి కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం జరిగే దిశగా కీలక అడుగు పడింది. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ మరియు మృతురాలి కుటుంబ సభ్యులు చేపట్టిన నిరాహార దీక్ష... పోలీసుల సమక్షంలో యాజమాన్యం ఇచ్చిన హామీతో తాత్కాలికంగా విరమించబడింది. ఈ వార్త నందిగామ ప్రాంతంలో ప్రస్తుతం సంచలనంగా మారింది. గతంలో 2024 సంవత్సరంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం స్థానికంగా ఒక భారీ ప్రచార (క్యాంపెయినింగ్) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న కొత్త స్వరూపారాణి కూడా పాల్గొన్నారు. ఆ సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. ఉపాధ్యాయురాలి మృతికి కారణమైన యాజమాన్యం నుండి తమ కుటుంబానికి సరైన ఆసరా, న్యాయం జరగలేదని స్వరూపారాణి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్వరూపారాణి కుటుంబానికి జరుగుతున్న అన్యాయంపై శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందిగామ బ్రాంచ్ ప్రిన్సిపల్ రమేష్ తీవ్రంగా స్పందించారు. ఉపాధ్యాయురాలి కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకు తాను కూడా వారి వెంటే ఉండి పోరాటం సాగిస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే బాధితులకు మద్దతుగా నందిగామలో నిరాహార దీక్షకు దిగడంతో ఒక్కసారిగా స్థానిక విద్యావర్గాల్లోనూ, ప్రజా సంఘాల్లోనూ కలకలం రేగింది. దీక్ష ఉద్రిక్తతకు దారితీయడంతో స్థానిక పోలీసుల జోక్యం అవసరమైంది. పరిస్థితి తీవ్రతను గమనించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ డీన్ వినోద్ వెంటనే రంగంలోకి దిగారు. నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) పి. శ్రీనివాసరావు సమక్షంలో మృతురాలి తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ రమేష్‌తో డీన్ వినోద్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం, రాబోయే 2026 సెప్టెంబర్ 11వ తేదీ నాటికి కొత్త స్వరూపారాణి కుటుంబానికి చట్టపరంగా మరియు మానవతా దృక్పథంతో తగిన పూర్తి న్యాయం చేస్తామని డీన్ వినోద్ అధికారికంగా హామీ ఇచ్చారు. అలాగే యాజమాన్యం తరఫున డీన్ వినోద్ ఇచ్చిన స్పష్టమైన హామీతో సంతృప్తి చెందిన స్వరూపారాణి కుటుంబ సభ్యులు మరియు ప్రిన్సిపల్ రమేష్ తమ నిరాహార దీక్షను తాత్కాలికంగా విరమించారు.

# వైద్య సేవల్లో జిల్లా ముందంజలో ఉండాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

వైద్య, ఆరోగ్య శాఖ కార్య క్రమాల అమలులో హనుమకొండ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు, గర్భి ణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజే రియన్ కేసులపై సమీక్ష నిర్వహించారు. గర్భిణీలకు నెలవారీ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించా లని, సాధారణ ప్రసవాల ను ప్రోత్సహించాలని సూచించారు. అధికంగా సిజేరియన్లు జరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆడిట్, తనిఖీలు చేపట్టాల ని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఇమ్యునైజేషన్‌తో పాటు జిల్లాలో విస్తృతంగా ఎన్సీడీ స్క్రీనింగ్, వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వ హించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, డీఐవో డాక్టర్ కృష్ణారావు, ఇతర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ, అంగన్వాడీ కేంద్రా లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వ హించారు. నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయా లని, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల రికార్డు ప్రక్రియను పూర్తి చేసి సకాలంలో చెల్లింపు లు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఇంకా అభివృద్ధి అవ సరమైన గ్రామాలను గుర్తించి కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారు లను ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీవో శ్రీను, జిల్లా సంక్షేమ అధి కారి విశ్వజ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధి కారులు, ఏఈలు తది తరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ లో ఓటర్లకు నోటీసులు ఇచ్చి పకడ్బందీగా విచారణ చేపట్టాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, నిబం ధనల ప్రకారం పారదర్శకం గా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారుల ను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్షించారు.హనుమకొండ జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు ఇప్పటివరకు సుమారు 75 శాతం నోటీ సుల జారీ పూర్తయిందని కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. విచారణ లు సజావుగా కొనసాగుతు న్నాయని, హాజరుకాని వారికి రెండోసారి నోటీసు లు జారీ చేసేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవో వెంకటేష్, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.







# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించా రు.పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించా లని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులపై తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియ జేయాలని ఆదేశించారు.ప్రజావాణిలో జిల్లా స్థాయి లో 123, డివిజన్ స్థాయి లో 23, మండల స్థాయిలో 123.. మొత్తం 269 దరఖా స్తులు అందాయి. కార్యక్ర మంలో డీఆర్వో శ్రీనివాస్, డీఆర్డీవో శ్రీను, సీపీవో సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ప్రజలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో టీజీపీసీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రారంభించారు.పీవోపీ, రసాయన రంగుల తో తయారు చేసిన విగ్రహా లను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వన రులు కలుషితమవుతా యని కలెక్టర్ తెలిపారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పర్యావరణహిత మట్టి విగ్రహాలతో వినాయ క చవితిని జరుపుకోవాల ని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీజీపీసీబీ నోడల్ అధికారి బి. జీమూత వాహన, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు పకడ్బందీగా విచారణ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్ఐఆర్‌లో అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, నిబం ధనల ప్రకారం పారదర్శకం గా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి సి. సుదర్శన్ రెడ్డి ఆదే శించారు. సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. మూడు నియోజకవర్గాల్లో కలిపి 1,94,395 నోటీసులు జన రేట్ చేసినట్లు తెలిపారు. ఇందులో 96,911 నోటీసు లకు సంబంధించి 5,001 మంది విచారణకు హాజరై నట్లు పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కె. కిషోర్ కుమార్, వై.వి. గణేష్, ఆర్డీవోలు సుమ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.




# పండగలు, జాతరల్లో పోలీసుల వ్యవహారశైలిపై శిక్షణ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

పండగలు, జాతరలు, ఊరే గింపుల సమయంలో భారీ జనసమూహాల మధ్య విధులు నిర్వహించే పోలీసులు వ్యవహరించా ల్సిన తీరుపై మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 43 మంది పోలీస్ శిక్షకులకు తరగతి గదిలో బోధనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ అనంతరం వీరు తమ జిల్లాల్లోని పోలీస్ సిబ్బందికి ఇదే అంశంపై శిక్షణ ఇవ్వనున్నారు.కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, సీటీసీ ఏసీపీ రమణబాబు, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.






# నాగారంలో పోలీస్ జాగృతి కళా బృందం అవగాహన

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

ప్రజల్లో సామాజిక చైతన్యం, నేరాలపై అవగా హన కల్పించేందుకు నాగారం గ్రామంలో పోలీస్ జాగృతి కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్, ఎస్ఐ రవి, గ్రామ పోలీస్ అధికారి వై. ప్రకాష్ పాల్గొన్నారు. కళా బృందం ఆట, పాటల ద్వారా సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీ టీమ్స్, డయల్ 100/112, మాదకద్రవ్యాల దుష్ప్రభా వాలు, రోడ్డు భద్రత, మూఢనమ్మకాల నిర్మూల నపై ప్రజలకు అవగాహన కల్పించింది. అనుమానా స్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ సూచించారు.కార్యక్రమానికి గ్రామస్థులు, యువత, స్థానిక పెద్దల నుంచి విశేష స్పందన లభించింది.



# జనాభా లెక్కల్లో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

జాతీయ జనాభా లెక్కల్లో బీసీ/ఓబీసీల కోసంప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి కచ్చి తమైన జనాభా వివరాల ను సేకరించాలని తెలంగా ణ బీసీ మహాసేన ఫౌండర్, చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.బీసీల జనాభా గణాంకాలు లేకుండా రిజర్వేషన్లు, సంక్షే మ పథకాలను శాస్త్రీయం గా అమలు చేయడం సాధ్యం కాదన్నారు. ఓబీసీ కాలమ్ ఏర్పాటు సాంకేతి కంగా సాధ్యం కాదన్న వాద నను ఆయన ఖండించా రు. ఒకే కులానికి రాష్ట్రాల వారీగా వేర్వేరు పేర్లు ఉండ టంతో ఏర్పడుతున్న సమస్యను ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ నంబర్ కేటాయించడం ద్వారా పరిష్కరించవచ్చన్నారు.బీసీల హక్కుల కోసం జాతీయ స్థాయిలో రాజ కీయ పార్టీలు, ప్రజా సంఘా లు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలు తమ హక్కులపై అవగాహ న పెంచుకుని ఐక్యంగా ఉద్యమించాలని క్రాంతికుమార్ కోరారు.

# నేత్రదానం తో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)

41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా హసన్‌పర్తిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల లో నేత్రదాన అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ.. "సర్వేంద్రియానం నయనం ప్రధానం" అని పేర్కొన్నా రు. కంటి జబ్బులు, నివా రణ చర్యలపై అవగాహన కల్పిస్తూ నేత్రదానం చేసి ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో డీఐవో డాక్టర్ ఎ. కృష్ణారావు, నేత్ర వైద్యులు డాక్టర్ మునీబ్, డాక్టర్ రామ్ భార్గవ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ లక్ష్మి, వైద్య సిబ్బంది, అధ్యాపకులు, 450 మంది విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)



తెలంగాణలో విద్యా వ్యవ స్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తెలంగాణరక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేస్తూ సోమ వారం హనుమకొండలో విద్యార్థులతో కలిసి 'ఫీజు పోరు యాత్ర' నిర్వహించా రు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనం తరం వేలాది మంది విద్యా ర్థులతో కలిసి సుమారు మూడు కిలోమీటర్ల మేర కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. కలెక్టరేట్ వద్ద పోలీసులు అనుమతించ కపోవడంతో కవిత, విద్యా ర్థులు కొద్దిసేపు బైఠాయించి నిరసన తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లు రూ.13 వేల కోట్లకు పైగా ఉన్నాయని, వాటిని టైంబౌండ్‌లో విడుదల చేయాలని కవిత డిమాండ్ చేశారు. బకాయిల కారణం గా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉద్యోగ అవకాశా లు కోల్పోతున్నారని పేర్కొ న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పా యిని కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
08 మంగళవారం సెప్టెంబర్ 2026
www.prajaveekshanam.in

# అర్హులందరికీ 'ఎన్టీఆర్ భరోసా' కొత్త పెన్షన్లు: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటన

ఏలూరు సెప్టెంబర్ 07(ప్రజా వీక్షణం)

ఆర్థికంగా ఎంత భారమైనప్పటికీ అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరంతరం అందించాలన్న బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి ఎంతో దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. (సెప్టెంబర్ 07) నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించిన నేపథ్యంలో, ఏలూరు ఎంపీ మీడియాకు ఒక సమగ్రమైన ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమాజంలో అట్టడుగున ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డప్పు కళాకారులు, చర్మకారులు, అలాగే ట్రాన్స్ జెండర్ వర్గాల్లో సరైన అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సవినయంగా కోరారు.రాష్ట్రంలో ఇప్పటికే నిరంతరాయంగా అమలవుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా దాదాపు 63 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రభుత్వం ప్రతి నెలా రూ. 2,693 కోట్లు భారీగా ఖర్చు చేస్తోందని ఎంపీ గుర్తుచేశారు. ఇందులో కేవలం ఒక్క ఏలూరు జిల్లాలోనే ప్రతినెలా సుమారు 2.53 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 111.60 కోట్ల మే?కి పెన్షన్ల పంపిణీ సజావుగా జరుగుతోందని ఆయన వివరించారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గడచిన 26 నెలల స్వల్ప కాలంలోనే కేవలం పెన్షన్ల పంపిణీ కోసమే ఏకంగా రూ. 73,507 కోట్లు ఖర్చు చేసి దేశానికే ఒక ఆదర్శంగా నిలిచిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనియాడారు. 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల రూపంలో వివిధ బలహీన వర్గాలకు చెందిన పేదలకు నెలకు రూ. 4,000 నుంచి గరిష్టంగా రూ. 15,000 వరకూ ఘనంగా ఆర్థిక సాయం అందుతోందని, ఈ విప్లవాత్మక విధానం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని ఆయన తెలిపారు.అర్హత ఉండి ఇప్పటి వరకు పెన్షన్ందని అర్హులైన పేదలందరికీ రాబోయే వచ్చే నెల నుంచే కొత్త పెన్షన్లను నేరుగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా సంకల్పించిందని ఎంపీ వెల్లడించారు.



ప్రభుత్వం కల్పించిన ఈ అద్భుతమైన అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల" కోసం ఆయా కేటగిరీల్లో అర్హత నిబంధనలు కలిగిన వారందరూ సెప్టెంబర్ 16వ తేదీ లోపు తమ తగిన ధృవీకరణ పత్రాలతో స్థానిక స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయాల్లో విధిగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక వైపు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, మరోవైపు అట్టడుగు వర్గాల సంక్షేమం అనే రెండు కళ్ళుగా భావించి పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఇటువంటి జనరంజక ప్రభుత్వానికి ప్రజలందరూ నిరంతరం అండగా నిలవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

# రైల్వే వంతెన కింద వేలాడుతున్న ఇనుప యాంగిల్.. ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు!

## -- ఫతేనగర్ ప్రధాన రహదారిపై ప్రయాణికులు, వాహనదారుల్లో ఆందోళన

బోయినపల్లి; సెప్టెంబర్ 7 (ప్రజావేక్షణం)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్ నుంచి ఫతేనగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని తొలి రైల్వే ట్రాక్ వంతెన కింద ఓ భారీ ఇనుప యాంగిల్ ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణికులను, వాహనదారులను భయాందోళనకు గురిచేస్తోంది. సుమారు 10--15 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన కింద వేలాడుతున్న ఇనుప యాంగిల్ ఎప్పుడైనా ఊడిపడి వాహన దారులు లేదా పాదచారులపై పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, చిన్న వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఇంత ప్రమాదకరంగా వేలాడుతున్న ఇనుప నిర్మాణాన్ని ఎందుకు గుర్తించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే బదులు, ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదకరంగా వేలాడుతున్న ఇనుప యాంగిల్ను తొలగించడంతో పాటు వంతెన కింద ఉన్న ఇతర ప్రమాదకర నిర్మాణాలను కూడా తనిఖీ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. బేగంపేట్ శ్యామలాల్ బిల్డింగ్ నివాసి బొప్పనపల్లి రాజ్కుమార్తో పాటు పలువురు స్థానికులు ఈ సమస్యను పత్రికా విలేకరి దృష్టికి తీసుకువచ్చి, అధికారులు స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.




# కార్యకర్తలంతా ఐక్యంగా కదిలితే విజయం మనదే: పోలవరం నియోజకవర్గం వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ఏలూరు:సెప్టెంబర్ 07( ప్రజా వీక్షణం )

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైస్సార్సీపీ పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా, వ్యూహాత్మకంగా పనిచేయాలని పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పిలుపునిచ్చారు. ఏలూరులో సోమవారం నాడు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించిన వైస్సార్సీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాబోయే స్థానిక ఎన్నికల సన్నద్ధత, పార్టీ ఐడీ కార్డుల పంపిణీ తదితర కీలక అంశాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు.వైస్సార్సీపీ పార్టీకి క్షేత్రస్థాయి కార్యకర్తలే అసలైన వెన్నెముక అని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ అంకితభావంతో, క్రమశిక్షణతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ వైస్సార్సీపీ పార్టీ జెండాను ఎగరేయడమే మన ముందున్న ఏకైక మరియు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.పదవులు గౌరవాన్ని మాత్రమే కాకుండా బాధ్యతలను కూడా పెంచుతాయని, కార్యకర్తల కష్టమే పార్టీకి బలమని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తను కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. స్థానిక ఎన్నికలు క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని, పట్టును చాటుకునేందుకు ఒక చక్కటి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోనూ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని, శ్రేణుల మధ్య సమన్వయం పెంచుకుని ప్రత్యర్థులకు దీటుగా ఎన్నికల రణక్షేత్రంలో నిలబడాలని పిలుపునిచ్చారు.పార్టీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయవచ్చని, ప్రతి బాధ్యతదారుడు తన పరిధిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొ నేందుకు పార్టీ శ్రేణులు సర్వసన్నద్ధంగా ఉండాలని కోరారు. కార్యకర్తల ఉత్సాహం, నాయకుల సమన్వయం, ప్రజల ఆశీ స్సులతో స్థానిక ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, మామిళ్లపల్లి జయప్రకాష్ తో పాటు నియోజకవర్గాల ఇన్చార్జులు, పలువురు ప్రముఖ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# నగర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ ఘనంగా జన్మదిన వేడుకలు

బోయినపల్లి; సెప్టెంబర్ 7,(ప్రజా వీక్షణం) 9

మేడ్చల్ మల్కాజ్గిరి నగర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ జన్మదిన వేడుకలను నగర దళిత సంఘం నాయకులు, ప్రకాశ్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్కు నాయకులు, అభిమానులు, సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి, శ్యామ్కు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు కె. సురేష్, నగర మాల సంఘం సీనియర్ నాయకులు కొండ కిరణ్ కుమార్, బేగంపేట గౌడ సంఘం నాయకులు కిషోర్ గౌడ్, బేగంపేట డివిజన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేకల శ్యామ్ ప్రజా సమస్యలపై, దళితుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తూ సామాజిక సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు, ఆయురారోగ్యాలు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్యామ్ సన్నిహితులు పాల్గొని కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు.



# నందిగామ నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించిన సుజనాచౌదరి

నందిగామ, సెప్టెంబర్ 7 (ప్రజా వీక్షణం):

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి నందిగామ పర్యటనలో భాగంగా 'మన ఊరు మన జెండా' కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నందిగామ నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి బీజేపీ కార్యకర్త అంకితభావంతో పనిచేసి పార్టీని అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం, నందిగామ పర్యటనకు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జిల్లా ఇన్ఛార్జ్ నార్నె తాతాజీ, కార్యదర్శి పోరుగండి నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు గౌటిక శివకృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, నాయకులు పాటిబండ్ల జయపాల్, సీతారామయ్య, సత్యనారాయణ, బీఎల్ఏ-1 పోసాని గురునాధం, జయశ్రీ, రజియా, సుందర రావు, రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షులు కామేశ్వరరావు, వెంకట్రావు, బాలకృష్ణ, మహేష్, వెంకటేశ్వరరావులతో పాటు పలువురు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.



# వృద్ధ మహిళపై సీఐ దురుసు ప్రవర్తన మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు

అమరావతి,సెప్టెంబర్7( ప్రజా వీక్షణం ):

బాపట్ల జిల్లా చీరాల టూటౌన్ సీఐ శశికుమార్ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ ఓ ఇంటి బయట వృద్ధురాలితో అసభ్యంగా ప్రవర్తించడం, దూషించడంపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. సీసీ కెమెరాలో నమోదైన ఈ దశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్చల్ చేస్తున్నాయి. చట్టప్రకారం, నైతికంగా ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదంటూ ప్రజా సంఘాల నేతలు మండిపడుతున్నారు.బాపట్ల జిల్లా చీరాల రెండో పట్టణ పోలీస్స్టేషన్ పరిధిలోని రామ్నగర్లో తాజాగా చోటుచేసుకున్న ఘటన పోలీసు శాఖ ప్రతిష్టపై మరోసారి చర్చకు దారితీసింది. ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఓ వృద్ధ మహిళతో రెండో పట్టణ సీఐ శశికుమార్ వ్యవహరించిన తీరుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. సెప్టెంబర్ 6వ తేదిన ఆదివారం కార్డన్ సెర్చ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వైరల్గా మారిన వీడియోలో సీఐ శశికుమార్ వృద్ధ మహిళతో దురుసుగా మాట్లాడుతున్న దృశ్యాలు, అభ్యంతరకరమైన పదజాలంతో సంభాషిస్తున్నట్లు కనిపించే, వినిపించే దృశ్యాలు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలలో మరింత అపనమ్మకాన్ని కలిగించేలా ఉన్నాయి. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం పేరుతో కొంతమంది పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉంటోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారి ఒక వృద్ధ మహిళతో దురుసుగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. పోలీస్శాఖ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ లు నిర్వహించే హక్కు ఉన్నప్పటికీ, ఆ సమయంలో పౌరుల, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించే అధికారం ఏ చట్టం ఇవ్వలేదు. పోలీసు నియమావళి ప్రకారం ప్రజలతో, ముఖ్యంగా బలహీన వర్గాలు, వృద్ధులతో సంయమనంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలి. డ్యూటీలో ఉండి కూడా దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన అధికారులపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలపై బాపట్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ లేదా ఇతర ఉన్నతాధికారులకు సాక్ష్యాలతో కూడిన వీడియో, లేదా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు కూడా ఫిర్యాదు చేసి న్యాయం కోరవచ్చు. పోలీసులు బూతులు తిట్టడం లేదా అసభ్య పదజాలం ఉపయోగించడం చట్టప్రకారం, నైతికంగా ఏమాత్రం సరైనది కాదు. భారత రాజ్యాంగం, చట్టాలు పౌరుల ఆత్మగౌరవానికి రక్షణ కల్పిస్తాయి. నిందితులతో లేదా సామాన్య ప్రజలతో మాట్లాడేటప్పుడు పోలీసులు గౌరవప్రదంగా ప్రవర్తించాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. పోలీస్ మాన్యువల్, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, డ్యూటీలో ఉన్న ఏ పోలీస్ అధికారి కూడా పౌరులను దూషించడం, అవమానించడం చేయకూడదు. ఎవరైనా వ్యక్తిని పబ్లిక్గా బూతులు తిడితే లేదా అవమానిస్తే భారతీయ న్యాయ సంహిత, ఇతర నిబంధనల ప్రకారం అది నేరంగా పరిగణించబడుతుంది. పోలీస్ స్టేషన్కు వచ్చిన వారిని లేదా రోడ్డుపై వెళ్లే వాహనదారులను బూతులు తిట్టడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఒకవేళ పోలీసులు అలా ప్రవర్తిస్తే సదరు పోలీస్ అధికారిపై ఉన్నత అధికారులు డీఎస్పి, ఎస్పికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు.

# హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

## మహిళా ఎమ్మెల్యేలు అని చూడకుండా దారుణం

## జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లారు: సబిత

హైదరాబాద్,సెప్టెంబర్1( ప్రజా వీక్షణం ):

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై అభ్యంతరకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది కేవలం తమకు జరిగిన పరాభవం కాదని, మొత్తం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన తీవ్ర అవమానమని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ 1,000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి తరలివచ్చిన తమను పోలీసులు అమానుషంగా అడ్డుకున్నారని, మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళుతూ, చీరలు లాగుతూ విచక్షణారహితంగా ప్రవర్తించారని ఆరోపించారు. "సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని పోలీసులు లాగుతుంటే, కేటీఆర్ సమయానికి వచ్చి అడ్డుకోకపోయి ఉంటే మమ్మల్ని అక్కడే పడేసి తొక్కేసేవారు.. కేటీఆర్ రావడంతోనే మేము ప్రాణాలతో బయటపడ్డాం" అని సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే గొంతు నొక్కడం, బట్టలు లాగడం, దాడికి దిగడం ఏ రకమైన ప్రజాపాలన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం... నేడు ప్రజాప్రతినిధులైన మహిళలకే రక్షణ లేకుండా చేస్తోందని దుయ్యబట్టారు. హక్కుల కోసం ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# థియేటర్లను షేక్ చేసిన సినిమా..



హిందీ చిత్రపరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించిన సినిమా ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించిన దిల్ చాహతా హై. ఈ కల్ట్ క్లాసికల్ సినిమా విడుదలై 25 సంవత్సరాలు పూర్తైనప్పటికీ ఈ మూవీ పట్ల సినీ ప్రియుల క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇందులో ఆమిర్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, అక్షయ్ ఖన్నా, ప్రీతి జింటా, సోనాలి కులకర్ణి , డింపుల్ కపాడియా ముఖ్య పాత్రలు పోషించారు. స్నేహం , ప్రేమ గురించి కొత్త పాఠాలను నేర్పుతూ, యువతరానికి ఎప్పటికీ ఇష్టమైన చిత్రంగా కొనసాగుతోంది. పావు శతాబ్దం క్రితం విడుదలైన కల్ట్ క్లాసిక్ 'దిల్ చాహతా హై' కథ, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ, అక్షయ్ ఖన్నా సరసన కథానాయికగా నటించడానికి డింపుల్ కపాడియా మొదట్లో సంకోచించారు. ఆమె గతంలో అక్షయ్ ఖన్నా తండ్రి వినోద్ ఖన్నా సరసన కథానాయికగా నటించినందున, తనకంటే 18 ఏళ్లు చిన్నవాడైన నటుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం సముచితమూ కాదన్నా సందేహమే ఈ సంకోచానికి కారణం. స్క్రిప్ట్ చదవగానే 'దిల్ చాహతా హై'లోని పాత్రను తాను తిరస్కరించినట్లు డింపుల్ కపాడియా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. తనకంటే 18 ఏళ్లు చిన్నవాడైన కథానాయకుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడానికి ఆమె మొదట్లో సంకోచించారు. తెరపై ఇంత వయసు వ్యత్యాసంతో ఉన్న జంటను ప్రేక్షకులు ఎలా అంగీకరిస్తారోనన్న ఆందోళనే ఆమె అయిష్టతకు కారణమని వెల్లడించారు. ఈ క్లాసిక్ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో విడుదలై 25 ఏళ్లు పూర్తి చేసుకుంది.తాను మొదట ఈ సినిమా ఆఫర్‌ను తిరస్కరించినట్లు నటి డింపుల్ కపాడియా వెల్లడించారు. తనకంటే చాలా చిన్నవాడైన హీరోతో ప్రేమలో పడే తార పాత్రను పోషించడానికి ఆమె మొదట సంకోచించారు. అయితే, కథలోని పటిష్టత, పాత్ర చిత్రణలోని లోతు చివరికి ఆమెను ఈ చిత్రంలో భాగం కావడానికి ఒప్పించాయని తెలిపింది. 2001లో విడుదలైన ఫర్హాన్ అక్తర్ తొలి దర్శకత్వ చిత్రం 'దిల్ చాహతా హై', అప్పటి వరకు వచ్చిన బాలీవుడ్ చిత్రాలకు పూర్తిగా భిన్నమైన రీతిలో వెండితెరపై స్నేహాన్ని, నగర జీవితాన్ని ఆవిష్కరించింది. ఈ చిత్రం, సినీ ప్రేమికులలో ఒక పెద్ద సంచలనాన్ని సృష్టించింది. సాంప్రదాయ చిత్రాల పద్ధతులను మార్చి, ఒక కొత్త ఒరవడిని సృష్టించిన ఈ ప్రేమ–స్నేహ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లను సాధించింది.

ఫోక్ సాంగ్స్, డ్యాన్స్‌లతో మంచి పాపులారిటీ సంపాదించికున్న నటి, గాయని మాధురి రాథోడ్ తన తోటి ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్ సాయితో నడుస్తున్న వివాదంలో తనకు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక తన నివాసంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈశ్వర్ సాయి తనను పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశాడని మాధురి రాథోడ్ పోలీసులను ఆశ్రయించి నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేసింది. అయితే, పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా నిందితుడైన ఈశ్వర్ సాయిని అరెస్ట్ చేయకపోవడం పట్ల ఆమె తీవ్ర నిరాశకు గురైంది. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నార్సింగి పోలీసులు ఈశ్వర్ సాయిని ఈ కేసు నుండి తప్పించడానికి తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని, తనకు పోలీసుల నుంచి కూడా సరైన న్యాయం అందడం లేదన్న తీవ్ర ఆవేదన ఆమెను కుంగదీసింది. కాగా మాధురి రాథోడ్ వ్యవహారంలో మరో ట్విస్ట్ నెలకొంది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఈశ్వర్ సాయిపై పెట్టిన కేసులో మరోసారి స్టేట్‌మెంట్ ఇచ్చింది. 16 రోజులు అయినా ఈశ్వర్ సాయిని ఎందుకు అరెస్టు చేయట్లేదు అంటూ ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో 24 గంటల్లో ఈశ్వర్ సాయిని అరెస్టు చేస్తామంటూ చెప్పిన నార్సింగి పోలీసులు.. ఈశ్వర్ సాయి, భార్య శరణ్య, సంధ్య రాణిపై మరో కేసు నమోదు చేయనున్నట్టు సమాచారం.

## మాధురి రాథోడ్-ఈశ్వర్ సాయి కేసులో ట్విస్ట్.. మరోసారి స్టేట్‌మెంట్.. !




## 'రంభ ఊర్వశి మేనక' కలెక్షన్స్ జోరు

ఈమధ్య సీరియస్ రోల్స్, ఇంటెన్స్ డ్రామాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్.. మళ్లీ తన సొంత ట్రాక్ అయిన ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ వైపు అడుగులేశారు. ఆడియన్స్ కూడా ఆయన నుంచి ఎక్కువగా ఆశించేది వింటేజ్ కామెడీ టైమింగే కావడంతో లేటెస్ట్ మూవీ 'రంభ ఊర్వశి మేనక'పై రిలీజ్ ముందే క్రేజ్ ఏర్పడింది. ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ కామెడీ ట్రాక్ లో ఈ సినిమా థియేటర్లలోకి వచ్చింది. మొదటి రోజు మార్నింగ్ షోస్ పడగానే కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వినిపించినప్పటికీ, సినిమాలోని ఫన్ ఎలిమెంట్స్ కుర్రాళ్లతో పాటు ఫ్యామిలీస్ కి కనెక్ట్ అవ్వడం మొదలైంది. రొటీన్ కమర్షియల్ మాస్ సినిమాల మధ్య కాసేపు రిలాక్స్ అయి హాయిగా నవ్వుకునే స్పేస్ దొరకడంతో నెమ్మదిగా మౌత్ టాక్ బలపడింది. ముఖ్యంగా శనివారం, ఆదివారం నాటికి బీ, సీ సెంటర్లలో కూడా ఈవెనింగ్ షోలకు ఆక్యుపెన్సీలు మెరుగవుతూ వచ్చాయి. ఈ పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్ బాక్సాఫీస్ కలెక్షన్లలో కనిపిస్తోంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 4.40 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి డీసెంట్ వీకెండ్ నంబర్లను నమోదు చేసింది. మిక్స్‌డ్ టాక్ ప్రభావం కొంత ఉన్నప్పటికీ ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం మామూలు విషయం కాదు. అల్లరి నరేష్ టైమింగ్‌కి, కామెడీ జానర్‌కు ఇంకా ఆ క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. సినిమాలో స్వర్గలోకం నేపథ్యం, రంభ, ఊర్వశి, మేనకలుగా కనిపించిన నటీమణులతో నరేష్ చేసిన కామెడీ ట్రాక్స్ కూడా హైలెట్ అయ్యాయి. లాజిక్కులు వెతక్కుండా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌ను మాత్రమే ఎంజాయ్ చేసే ఆడియన్స్‌కు ఈ కంటెంట్ బాగా రీచ్ అయింది. చైతన్ భరద్వాజ్ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆ ఫన్ మూడ్‌ను నిలబెట్టడంలో సాయపడ్డాయి. కథ పరంగా కన్ఫ్యూజన్ ఏమి లేదు, రన్‌టైమ్ తక్కువగా ఉండటం, నరేష్ తన మార్క్ కామెడీతో నెట్టుకురావడం సినిమాకు కలిసొచ్చింది. దర్శకుడు చంద్రమోహన్ నరేష్ కు తగ్గ ఫన్ ను క్రియేట్ చేశాడు, హాస్య మూవీస్ నిర్మాణ విలువలు సినిమా స్కేల్‌కు సరిపోయేలా ఉన్నాయి. పెద్దగా హంగులకు పోకుండా కేవలం ఫన్ ట్రాక్స్‌పైనే ఫోకస్ పెట్టడంతో బాక్సాఫీస్ వద్ద వీకెండ్ వరకు ఒక మోస్తరుగా నిలబడగలిగింది. అయితే చిత్రానికి అసలైన ఛాలెంజ్ సోమవారం నుంచే మొదలవుతోంది. వీకెండ్‌లో వచ్చిన డీసెంట్ నంబర్స్ మిక్స్‌డ్ టాక్ ఉన్న సినిమాలకు వర్కింగ్ డేస్‌లో కంటిన్యూ అవ్వడం అంత సులువు కాదు. ఇక రాబోయే రోజుల్లో ఈ సినిమా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

# 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా?

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది ప్యారడైజ్' క్లైమాక్స్‌లో భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్, సీజీ వర్క్ ఉంది. ఈ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదని, అందుకే విడుదల తేదీని వాయిదా వేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క క్లైమాక్స్ సీజీ వర్క్ కోసమే సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ జాప్యం జరుగుతోందని సమాచారం. ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ్' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ్' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది. ఇప్పటికే 'ప్యారడైజ్' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న కథానాయిక అనుష్క శెట్టి. -అరుంధతి-, -భాగమతి-, -బాహుబలి- వంటి భారీ చిత్రాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న స్వీటీ గత కొంతకాలంగా వెండితెరకు.. మీడియా ప్రమోషన్లకు దూరంగా ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అమ్మడు నటించిన చిత్రాలు విడుదలవుతున్నా? ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం అనుష్క నటనా జీవితానికి ముగింపు పలకాలనే ఆలోచనలో ఉన్నట్లు పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అనుష్క మలయాళంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ జానపద చిత్రం -కథనార్: ది విల్డ్ సోర్సరర్- లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రం ఫలితంపైనే అనుష్క భవిష్యత్తు ప్రణాళికలు ఆధారపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో క్రమం తప్పకుండా వరుస సినిమాలు చేసిన అనుష్క ఇటీవల కాలంలో కథల ఎంపికలో అత్యంత జాగ్రత్త వహిస్తున్నారు. మనసుకు నచ్చిన, ప్రాధాన్యత ఉన్న పాత్రలకు మాత్రమే ఓకే చెబుతున్నారు. అయితే సినిమాల ఎంపిక తగ్గించడంతో పాటుగా ఆయా చిత్రాల ప్రచార వేదికలపై ఆమె కనిపించకపోవడం అభిమానులను కలవరపెడుతోంది. పర్సనల్ లైఫ్, ఫిట్‌నెస్ లైఫ్‌స్టైల్‌పై దృష్టి పెట్టడం వల్లే ఆమె గ్లామర్ ప్రపంచానికి కాస్త విరామం ఇచ్చారని కొందరు విశ్లేషిస్తున్నారు. -కథనార్- చిత్రం పాన్-ఇండియా స్థాయిలో అత్యంత అట్టహాసంగా విడుదల కానుంది. ఈ సినిమా కనుక బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధిస్తే అనుష్క కెరీర్‌ను మరికొంత కాలం కొనసాగించే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్ ఫలితం తారుమారైతే స్వీటీ పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమకు గుడ్ బై చెప్పి, వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. అనుష్క శెట్టి గ్లామర్ పాత్రలకే పరిమితం కాలేదు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద హీరోలకు సమానంగా వసూళ్లు రాబట్టిన నటి. టాలీవుడ్, కోలీవుడ్‌లలో తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న అమ్మడు పరిశ్రమను వీడుతున్నారనే వార్తలు అభిమానులను నిరాశకు గురి చేస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా స్వీటీ తిరిగి పూర్తిస్థాయిలో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఏది ఏమైనా? -కథనార్- చిత్రం విడుదలయ్యే వరకు ఈ ప్రచారాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. అనుష్క నిర్ణయం ఏదైనా? అమ్మడు మళ్లీ పూర్వ వైభవంతో వెండితెరపై మెరవాలని.. మరిన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని అభిమానులు మాత్రం బలంగా కోరుకుంటున్నారు.

## ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేస్తుందా?




Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com